జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 179 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: దశమి - 20:02:45 వరకు నక్షత్రంఉత్తరాషాఢ - నిండా రాత్రి వరకు కరణంతైతిల - 07:00:48 వరకు, గర - 20:02:45 వరకు పక్షంశుక్ల యోగంశోభన - 16:05:56 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## యూపీఐ ఛార్జీలు వద్దు..

**కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి**
**మనుగడకే ప్రమాదమని హెచ్చరిక**


యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే

మిగతా 2లో..

## తాతా మధు, నవీన్ రెడ్డికి హైకోర్టు నోటీసులు

స్పీకర్‌ను దూషించిన కేసులో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో వీరిద్దరిని అరెస్టు చేయొద్దని నాంపల్లి కోర్టు ఆదేశించింది. దీనిపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాలని పోలీసులు పిటిషన్ వేశారు. వీరిద్దరూ కలిసి అసభ్య పదజాలంతో దూషించారని, రాజ్యాంగబద్ధ

మిగతా 2లో..



## దానం పిటిషన్ ను స్వీకరించిన సుప్రీం

**రేపు విచారించనున్న సుప్రీం ధర్మాసనం**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు

మిగతా 2లో..

## రామ మందిరంలో భారీ కుంభకోణం

**అయోధ్యలో 105 సార్లు విరాళాల చోరీ**
**నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం**

అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్

మిగతా 2లో..



## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం

**జపోరిఝియాను లక్ష్యంగా దాడులు**

రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి. జపోరిఝియాలోని షాపింగ్ మాల్స్, నివాస సముదాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, ఇది మాస్కో నియంత్రణ కోల్పోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పర దాడులకు తెగబడుతుండటంతో ప్రస్తుతం కాల్పుల విరమణకు ఉన్న అవకాశాలు క్షీణించాయి. మరోవైపు, ఈ వారం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ క్రమంలో రష్యాతో ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలపై చర్చించేందుకు జెలెన్‌స్కీ, ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉందని సమాచారం.





## ప్రైమ్ ఏరియాలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు..

- ఎల్3 కేటగిరిలో అనర్హులకు అందజేస్తాం
- ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి
- లక్ష ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చేస్తాం
- విడతల వారీగా ప్రక్రియ కొనసాగుతుంది
- లాటరీ ద్వారా పారదర్శకంగా ఎంపిక
- సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేస్తాం
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్‌లో పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. శేరిలింగంపల్లి రాయదుర్గం--మల్కం చెరువు ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. ఒక్కో నియోజకవర్గంలో తొలి దశగా 480 ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక లాటరీ ద్వారా పారదర్శకంగా జరుగుతుందని, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేస్తామని చెప్పారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించడంతో పాటు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఎకరం ధర సుమారు రూ.250 కోట్ల నుంచి రూ. 270 కోట్ల వరకు పలుకుతుందని.. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లబ్ధిదారులైన ప్రతి కుటుంబ సభ్యులకి టవర్‌లో

మిగతా 12లో..

## ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం సెగ!

**బారికేడ్లు పీకి గణేష్ ఉత్సవ సమితి నిమజ్జనం**
**పోలీసులతో ఉత్సవ సమితి ఘర్షణ, ఉద్రిక్తత**



వినాయక చవితి సమయంలో హైదరాబాద్ అంటేనే గుర్తొచ్చేది ఖైరతాబాద్ గణేషుడు, ట్యాంక్ బండ్. అయితే వినాయక నిమజ్జనోత్సవాల వేళ నగరంలోని బండ్ వద్ద మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ వైపు నిమజ్జనాలు చేయకుండా పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే అడ్డుగా ఏర్పాటు చేసిన ఇనుప బారికేడ్లను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శోభాయాత్రగా వచ్చి మరి బారికేడ్లను

మిగతా 2లో..

## 22ఏపై తక్షణమే విచారణ చేపట్టాలి

- సీఎస్‌కు ఎన్‌హెచ్ఆర్‌సీ నోటీసులు
- స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు
- 4 వారాల్లో రిపోర్టు ఇవ్వాలని ఆదేశం



తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో రిపోర్టు ఇవ్వాలని స్పష్టం చేసింది. 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కమిషన్ ఈమేరకు చర్యలు తీసుకుంది.



## జూరాల ప్రాజెక్ట్ ముట్టడికి బీఆర్ఎస్ పిలుపు

- సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్
- ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్న పోలీసులు
- జూరాల ప్రాజెక్ట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత..
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హౌస్ అరెస్ట్
- సాగునీళ్లు అడిగితే బీఆర్ఎస్ నేతల అరెస్టులా?
- ప్రభుత్వానికి సిగ్గుండాలంటూ కేటీఆర్ ఫైర్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రాజెక్టు ముట్టడి పిలుపు జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. చంద్రబాబు తన నియోజకవర్గం కుప్పంకు కృష్ణా నీళ్లు సైతం తీసుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జిల్లాలోనే ఉన్న జూరాల నుంచి పాలమూరు రైతులకు నీళ్లు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కాలువలకు నీళ్లు ఇచ్చి ఆయకట్టును కాపాడేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీటి ప్రాధాన్యతను మర్చిపోయి పంటలను ఎండబెడుతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే

మిగతా 12లో..

## ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదు

**పెద్ద మార్పులు ఉంటే ఏడాది ముందే సమాచారం**
**సిలబస్ మార్పుపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన జారీ**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక స్పష్టతనిచ్చింది. పోటీ పరీక్షల సిలబస్‌లో మార్పులు చేస్తారంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో

మిగతా 2లో..







## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త డేటా సెంటర్

**మైక్రోసాఫ్ట్ నాలుగో క్లౌడ్ రీజియన్ ప్రారంభం**
**ప్రపంచ డేటాలో భారత్ వాటా 20 శాతం**

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారతదేశంలో తన క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మౌలిక సదుపాయాలను భారీగా విస్తరించింది. దేశంలో నానాటికీ పెరుగుతున్న డేటా సెంటర్ల అవసరాలు, ఏఐ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో తన నాలుగో క్లౌడ్ రీజియన్‌ను సోమవారం ప్రారంభించింది. 'ఇండియా సౌత్ సెంట్రల్' పేరుతో ఏర్పాటైన ఈ కేంద్రం, కంపెనీ క్లౌడ్ సేవలను మరింత బలోపేతం చేయనుంది. భారత్‌లో ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంతో కలిపి దేశంలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. క్లౌడ్ సామర్థ్యం, ఏఐ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కోసం గతంలో ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలో ఈ విస్తరణ ఒక కీలక భాగం. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్

మిగతా 2లో..

## 'సర్' పేరుతో వికృత చేష్టలు

**సీపీఐ సీనియర్ నేత నారాయణ**

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్) పేరుతో చేపడుతున్న వింత, వికృత చర్యలు ప్రజల ప్రాథమిక ఓటు హక్కును కాపాడేలా లేవని, విజ్ఞతలేని తీరుతో ఓటర్లను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని సీపీఐ సీనియర్ నేత నారాయణ ఘాటుగా విమర్శించారు. సర్ ప్రక్రియ పేరుతో ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న వైఖరి 'ఎద్దు ఈనిందంటే దూడను గాట్లో కట్టేయమన్నట్లుగా' ఉందని ఎద్దేవా

మిగతా 2లో..

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

**రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు**
**సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమైంది. సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ

మిగతా 2లో..

# సంపాదకీయం

## తిరుగులేని నేత పుతిన్

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజా బలం పొందిన నేతల్లో రష్యా దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని చెప్పుకోవచ్చు. అలంటి నేత దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేస్తూ పాలనలో కొంగొత్త శకానికి నాంది పలుకుతూ మకుటంలేని రాజకీయ నాయకుడిగా కొనసాగుతున్నాడు. తాజాగా పుతిన్‌కు మద్దతుగా ఉన్న యునైటెడ్ రష్యా పార్టీ రికార్డు స్థాయిలో సీట్లు సాధించింది. 450 స్థానాలున్న స్టేట్ డూమాలో ఆ పార్టీకి 355 సీట్లు దక్కే అవకాశం ఉందని ప్రాథమిక ఫలితాలను సూచిస్తున్నాయని రష్యా కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 95 శాతానికి పైగా బ్యాలెట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి యునైటెడ్ రష్యాకు పార్టీ జాబితా ఓట్లలో 57.83 శాతం లభించాయి. రష్యా డూమాలో సగం అంటే 225 స్థానాలకు పార్టీ జాబితా విధానంలో, మిగిలిన 225 స్థానాలకు సింగిల్-మెంబర్ నియోజకవర్గాల విధానంలో ఎన్నికలు జరిగాయి. సింగిల్-మెంబర్ స్థానాల్లోనూ యునైటెడ్ రష్యా అభ్యర్థులు 208 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఆ పార్టీకి 147 పార్టీ-లిస్ట్ సీట్లు, 208 నియోజకవర్గ సీట్లు కలిపి 355 స్థానాలు దక్కనున్నాయి. ఇది యునైటెడ్ రష్యా చరిత్రలోనే అత్యధిక పార్లమెంటరీ సీట్లుగా నిలవనుంది. 2016 ఎన్నికల్లో సాధించిన 343 సీట్ల రికార్డును తాజా ఫలితాలు అధిగమించాయి. రాజ్యాంగ సవరణలకు అవసరమైన 301 సీట్లకు మించి ఆ పార్టీకి బలమైన మెజారిటీ లభించనుంది. ఈ ఎన్నికలు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తి స్థాయి దాడి ప్రారంభమైన తర్వాత జరిగిన తొలి పార్లమెంటరీ ఎన్నికలు. పుతిన్ ఈ ఎన్నికలను యుద్ధానికి ప్రజల మద్దతును చూపించే ప్రక్రియగా అభివర్ణించారు. అయితే యుద్ధాన్ని వ్యతిరేకించే యాబ్లోకో పార్టీని జాతీయ పార్టీ-లిస్ట్ బ్యాలెట్ నుంచి తొలగించడంతో పాటు, పలువురు ప్రతిపక్ష నేతలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోయారని అంతర్జాతీయ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ఇతర పార్టీల విషయానికి వస్తే కమ్యూనిస్ట్ పార్టీకి సుమారు 40, ఎల్డీపీఆర్ కు 25, న్యూ పీపుల్ పార్టీకి 20, ఎ జస్ట్ రష్యాకు 4 సీట్లు లభించే అవకాశం ఉంది. మొత్తం పోలింగ్ శాతం 59.32 శాతంగా నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది. తుది అధికారిక ఫలితాలు సెప్టెంబర్ 25 నాటికి వెలువడే అవకాశం ఉంది. మరోవైపు ఎన్నికల చివరి రోజైన ఆదివారం (సెప్టెంబర్ 20) రష్యా రాజధాని మాస్కో, పరిసర ప్రాంతాలపై భారీ డ్రోన్ దాడులు జరిగాయి. రష్యా అధికారులు తెలిపిన ప్రకారం సుమారు 1,600 డ్రోన్లు ప్రయోగించగా, వాటిలో 450 వరకు మాస్కోను లక్ష్యంగా చేసుకున్నాయి. దాడుల్లో ప్రాణనష్టం, మౌలిక వసతులకు నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించడమే లక్ష్యమని రష్యా ఆరోపించగా, ఉక్రెయిన్ నుంచి దీనిపై పూర్తి అధికారిక వివరణ వెలువడలేదు. ఈ నేపథ్యంలో రష్యా పార్లమెంటులో యునైటెడ్ రష్యా ఆధిపత్యం మరింత బలపడనుంది. అయితే ప్రతిపక్ష పార్టీలకు పోటీ అవకాశాలపై వచ్చిన అభ్యంతరాలు, ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతాల్లో నిర్వహించిన ఓటింగ్, ఎన్నికల ప్రక్రియపై అంతర్జాతీయ విమర్శలు కూడా ఈ ఫలితాలతో పాటు చర్చకు వస్తున్నాయి. ఏదేమైనా పుతిన్ తన అపర చణక్యంతో ప్రస్తుతం జరిగిన పోటీలో విజయం సాధించి తన పార్టీ ని మరింత పటిష్ట పరిచాడనడంలో అతిశయోక్తిలేదు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

మొదటిపేజీ తరువాయి..

భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూములు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు. సర్వే నంబర్ 325 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతులకు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాలని సూచించారు. ఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు, ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే.. నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదు

మొదటిపేజీ తరువాయి..

వస్తున్న వదంతులకు కమిషన్ తెరదించింది. సిలబస్ మార్పుపై అభ్యర్థుల నెలకొన్న ఆందోళనలు, వారి నుంచి వెల్లువెత్తుతున్న వినతుల నేపథ్యంలో టీజీపీఎస్సీ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. సిలబస్ సమీక్ష కోసం ప్రస్తుతానికి ఎలాంటి కమిటీని ఏర్పాటు చేయలేదని టీజీపీఎస్సీ కార్యదర్శి స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల సిలబస్‌లో ఏవైనా భారీ మార్పులు చేపట్టాల్సి వస్తే, ఆ విషయాన్ని కనీసం ఏడాది ముందే అభ్యర్థులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా అభ్యర్థులు మారిన సిలబస్‌కు అనుగుణంగా సిద్ధమవడానికి తగిన సమయం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఏవైనా స్వల్ప మార్పులు లేదా చేర్పులు అవసరమైతే, ఆ వివరాలను సంబంధిత ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌తో పాటే వెల్లడిస్తామని వివరించారు. సిలబస్ మార్పుపై అభ్యర్థులు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. కమిషన్ ఇచ్చిన ఈ స్పష్టతతో లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఊరట లభించినట్లయింది.




## రామ మందిరంలో భారీ కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

## దానం పిటిషన్ ను స్వీకరించిన సుప్రీం

మొదటిపేజీ తరువాయి..

సమ్మతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024




లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన పాత ఆదేశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించడంతో ఈ వివాదం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మెట్లు ఎక్కింది.

మరోవైపు సుప్రీంకోర్టులో ఊరట లభించడం కష్టమేనన్న అభిప్రాయంబలంగా ఉంది. చట్టపరంగా అనర్హత వేటు పడినప్పటికీ, తదుపరి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయకుండా నిరోధించే నిబంధన ఏదీ లేదు కాబట్టి దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఈ పరిణామంతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యం కాగా, ఇక్కడ రాజకీయ పరిస్థితులు పూర్తిగా దానం నాగేందర్ చుట్టూనే తిరుగుతున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే.. పార్టీల సిద్ధాంతాల కంటే దానం నాగేందర్ వ్యక్తిగత ప్రభావమే ఇక్కడ ఎక్కువ పనిచేస్తుందని స్పష్టమవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏవైనా సరే.. నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, డివిజన్ స్థాయి నేతలతో ఆయనకు దశాబ్దాలుగా ఉన్న ప్రత్యక్ష పరిచయాలు, బలమైన అనుచరగణమే ఆయన ప్రధాన బలం. ఖైరతాబాద్‌లో ప్రత్యేకంగా ఏ ప్రతిపక్ష పార్టీకీ బలమైన సంస్థాగత క్యాడర్ నిర్మాణం లేకపోవడంతో, దానం నెట్‌వర్కే ప్రధాన శక్తిగా నిలుస్తోంది. ఇక పార్టీల సమీకరణాల పరంగా చూస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌తో సంప్రదాయబద్ధంగా పాత ఓటుబ్యాంకు ఉంది. దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగినప్పుడు.. ఆయన వ్యక్తిగత ఇమేజ్, బస్తీల్లో ఉన్న పట్టుకు తోడు కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటుబ్యాంకు, శ్రేణులు ఏకమవుతాయి. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల హోదా తోడవటం దానం నాగేందర్‌కు ఉపఎన్నికలో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉందనేది పొలిటికల్ ట్రెండ్స్ చెబుతున్నాయి. ఈ పరిస్థితి ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు అతిపెద్ద సవాలుగా మారింది. ఖైరతాబాద్‌లో స్థానికంగా దానం స్థాయి బలమైన, నియోజకవర్గమంతా తెలిసి ఉన్న ప్రత్యామ్నాయ నాయకుడు బీఆర్ఎస్‌కు లేకపోవడం పెద్ద లోటు. గతంలో దానంను నమ్ముకునే అక్కడ బీఆర్ఎస్ రాజకీయం నడిచింది. ఇప్పుడు ఆయననే ఎదుర్కొని నిలబడటానికి బలమైన లోకల్ క్యాడర్, సమర్థుడైన అభ్యర్థి దొరకడం గులాబీ పార్టీకి కత్తిమీద సాము లాంటిదే. ప్రభుత్వ బలం, దానం పర్సనల్ క్యాడర్‌ను తట్టుకుని పోరాడటం బీఆర్ఎస్‌కు అంత తేలికైన విషయం కాదు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పరిస్థితి కూడా ఇక్కడ ఏమంత ఆశాజనకంగా లేదు. గతంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉన్న సమయంలో మాత్రమే బీజేపీ ఈ నియోజకవర్గంలో విజయం సాధించగలిగింది. ఆ తర్వాత ఒంటరిగా పోటీ చేసిన ప్రతిసారి డిపాజిట్ కోల్పోవడం లేదా నామమాత్రపు ఓట్లకే పరిమితమవ్వడం జరిగింది. నగర పరిధిలో ఉనికి ఉన్నప్పటికీ, ఖైరతాబాద్‌లోని స్థానిక బస్తీ ఓటర్లను ఆకట్టుకునే స్థాయి బలమైన కేడర్ గానీ, అభ్యర్థి గానీ బీజేపీకి కూడా పెద్దగా అందుబాటులో లేరు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైన వేళ, మిగిలిన ప్రతిపక్ష పార్టీల వద్ద గట్టి అభ్యర్థులు, బలమైన క్యాడర్ లేకపోవడం దానం నాగేందర్‌కు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. చట్టపరమైన తీర్పు దానంకు ప్రతికూలంగా వచ్చినా, ప్రజాక్షేత్రంలో మాత్రం అధికార పార్టీ బలం, తన సొంత ఇమేజ్, స్థానిక బస్తీ ఓటర్ల మద్దతుతో ఆయన మరోసారి విజయం సాధించే అవకాశాలే మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం సెగ!

మొదటిపేజీ తరువాయి..

పీకివేయడంతో పాటు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని నిలిపివేస్తూ, వేలాది మంది భక్తుల నమ్మకాలను దెబ్బతీసేలా తెలంగాణ ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వినాయక నిమజ్జనాన్ని అడ్డుకోవడానికి పోలీసులు నిర్మించిన ఈ ముళ్లకంచెలు, బారికేడ్లను తొలగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ జలాశయంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనాన్ని ట్యాంక్ బండ్‌పై పూర్తిగా నిషేధించాలని కొన్నేళ్ల కిందటే తెలంగాణ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం కేవలం మట్టి విగ్రహాలను



మాత్రమే నిమజ్జనం చేయాలని, మిగిలిన వాటిని నగరం నలుమూలలా ఏర్పాటు చేసిన బేబీ పాండ్స్, ఎన్టీఆర్ మార్గ్ వైపు మాత్రమే అనుమతించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ట్యాంక్ బండ్ ప్రధాన రహదారి వైపు నుంచి హుస్సేన్ సాగర్‌లోకి గణేష్ విగ్రహాలను వేయకుండా అధికారులు, పోలీసులు ఇనుప గ్రిల్స్, బారికేడ్లను ఏర్పాటు చేశారు. మరోవైపు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మాత్రం తమ పూర్వీకుల కాలం నుంచి హుస్సేన్ సాగర్‌లోనే నిమజ్జనం చేసే ఆచారం ఉందని, ఉన్నట్టుండి రాష్ట్ర ప్రభుత్వం, కోర్టులు నిమజ్జనాలపై ఆంక్షలు విధించడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని వాదిస్తోంది. నిమజ్జనం చివరి ఘట్టం సజావుగా సాగాలంటే ట్యాంక్ బండ్‌పై ఆంక్షలు ఎత్తివేసి, వాహనాలను అనుమతించాలని డిమాండ్ చేస్తోంది. వినాయక నిమజ్జనం చేయకుండా ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి నేతలు తొలగించడంతో అక్కడ పోలీసులు భారీగా మోహరించారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అదనపు పోలీసు బలగాలతో ట్యాంక్ బండ్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని, దురుసుగా ప్రవర్తిస్తూ నిబంధనలు ఉల్లంఘించడం ఎవరికీ మంచిది కాదని పోలీసులు వారికి సూచించారు.

మరోవైపు.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలపై ఆంక్షలు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే అమలు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనం చేయకూడదని సూచించే ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్‌పై నుంచి విగ్రహాలను నేరుగా సరస్సులోకి వేయకుండా 10 అడుగుల రైలింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో నిమజ్జనానికి క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు వెల్లడించిన ప్రకారం.. అక్కడ మట్టి, పర్యావరణహిత విగ్రహాలకు నిమజ్జన సదుపాయం కల్పిస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా ప్రాంతాల్లో కృత్రిమంగా బేబీ పాండ్లను ఏర్పాటు చేస్తున్నారు. అయితే.. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మాత్రం ట్యాంక్‌బండ్‌ను సంప్రదాయ నిమజ్జన ప్రాంతంగా పేర్కొంటూ ఆంక్షలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ.. ట్యాంక్‌బండ్ వద్దే నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అధికారులు విధించిన ఆంక్షలను అంగీకరించబోమని సమితి ప్రతినిధులు తేల్చి చెబుతున్నారు. ఇప్పటికే ఈ అంశంపై భాగ్యనగర్ ఉత్సవ సమితి తమ నిరసనను వ్యక్తం చేసింది. సోమవారం ట్యాంక్‌బండ్ ప్రాంతంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆదివారమే ప్రకటనను విడుదల చేసింది. ప్రభుత్వం, అధికారులే ట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లు చేయాలని.. లేకపోతే తామే క్రేన్లను తీసుకువచ్చి నిమజ్జనాలు చేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. గణేష్ నిమజ్జనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాయి. వివిధ ప్రాంతాల్లో తాత్కాలిక నిమజ్జన కొలనులు, క్రేన్లు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టినట్లు ప్రభుత్వ టెండర్ వివరాలు కూడా వెల్లడిస్తున్నాయి. ట్యాంక్‌బండ్ పరిసరాల్లోనూ నిమజ్జన ఊరేగింపులకు సంబంధించిన మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేపట్టినట్లు టెండర్ రికార్డుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే.. ఒకవైపు కోర్టు ఆదేశాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని అధికారులు నిర్దేశించిన మార్గాల్లో నిమజ్జనాలు నిర్వహించాలని సూచిస్తుండగా.. మరోవైపు సంప్రదాయ పద్ధతిలో ట్యాంక్‌బండ్ వద్దే నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి పట్టుబడుతోంది. దీంతో హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనాలపై మరోసారి తీవ్ర వివాదం తలెత్తింది.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్
# కొత్త డేటా సెంటర్

మొదటిపేజీ తరువాయి..

ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ.. భారతదేశం తన డిజిటల్ పరివర్తన ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని అన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా డేటాను ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలుస్తోందని ఆయన తెలిపారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న డేటాలో దాదాపు 20 శాతం భారతదేశం నుంచే వస్తోంది. కానీ ప్రపంచ డేటా సెంటర్ల సామర్థ్యంలో మన దేశ వాటా కేవలం 3 శాతం మాత్రమే. ఈ రెండు సంఖ్యల మధ్య ఉన్న వ్యత్యాసమే ఈ దశాబ్దంలో భారత్‌కు ఎదురయ్యే అతిపెద్ద అవకాశం" అని ఆయన వివరించారు. ప్రస్తుతం భారతదేశంలో సుమారు 2 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యం ఉందని, 2035 నాటికి ఇది 12 నుంచి 14 గిగావాట్లకు పెరుగుతుందని చందోక్ అంచనా వేశారు. వ్యాపారాలు, ప్రభుత్వ విభాగాలు, ఇతర సంస్థలు ప్రయోగాల దశను దాటి ఏఐ అప్లికేషన్లను భారీ స్థాయిలో ఉపయోగించడం మొదలుపెట్టడంతో, ఈ విస్తరణ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఏఐ సేవలకు ఇప్పటికే బలమైన డిమాండ్ ఉందని, భవిష్యత్ వృద్ధికి అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను నిర్మించడమే ఇప్పుడు ప్రధాన సవాలని ఆయన స్పష్టం చేశారు. "మనం నిర్మిస్తున్న డిజిటల్ స్కేల్‌కు తగిన భౌతిక స్కేల్ కూడా అవసరం

## మమతా బెనర్జీకి బిగ్ షాక్

పశ్చిమ బెంగాల్ రాజకీయ రంగాన్ని శాసిస్తూ, సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఏకచత్రాధిపత్యం చెలాయించిన మమతా బెనర్జీకి తన సొంత రాజకీయ ఉనికిలోనే అతిపెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన అంతర్గత తిరుగుబాటు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో.. అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పేరును, పార్టీ అధికారిక గుర్తు అయిన గడ్డిపూలు గుర్తును రెండు వర్గాలు వాడటానికి వీల్లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా ఫ్రీజ్ చేస్తూ సంచలన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 6న జరగబోయే నందిగ్రామ్, రెజినగర్ శాసనసభ ఉపఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం వెలువడటం బెంగాల్ రాజకీయాల్లో సంచలనం రేపింది. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీలో చెలరేగిన తిరుగుబాటు. ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ, సీనియర్ నేత అరూప్ రాయ్ నేతృత్వంలోని రెబల్ వర్గం అసెంబ్లీలో మెజారిటీ ఎమ్మెల్యేలు సుమారు 60 మంది మద్దతును కూడగట్టుకుని, తామే అసలైన టిఎంసి అని క్లెయిమ్ చేయడం ప్రారంభించింది. 1998లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి, సొంత చేతులతో గీసుకున్న గడ్డిపూలు గుర్తుతో పార్టీని నిర్మించుకున్న మమతకు.. ఇప్పుడు ఎన్నికల సంఘం ముందు తన సొంత పార్టీ గుర్తుపైనే హక్కులను నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి ఇరువర్గాల వాదనలు విన్న ఎన్నికల కమిషన్, సింబల్స్ ఆర్డర్ లోని పేరా 15 ప్రకారం.. ప్రధాన వివాదంపై తుది విచారణ తేలేవరకు ఇరువర్గాలకు సమాన ప్రాతిపదికన అవకాశమివ్వాలని భావించింది.

## తాతా మధు, నవీన్ రెడ్డికి హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

పదవిలో ఉన్న స్పీకర్‌నే ఇద్దరూ దూషించారని పీపీ పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని పీపీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఓఎస్డీ వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వీరిద్దరిపై ఎస్టీ, ఎస్సీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఇరువర్గాల వాదనలను విన్న న్యాయమూర్తి, పోలీసుల రిమాండ్ విజ్ఞప్తిని తోసిపుచ్చారు. నిందితులు ఇద్దరూ చెరో పదివేల చొప్పున పూచీకత్తుతో పాటు రెండేసి ష్యూరిటీలను సమర్పించాలని ఆదేశించింది. గతంలో సభాపతి గౌరవాన్ని భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అలాగే వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతూ మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని, శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

## యూపీఐ ఛార్జీలు వద్దు..

మొదటిపేజీ తరువాయి..

అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది. విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరహా రిటైలర్లకు యూపీఐ ఎండీఆర్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో కూడిన డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను కొనసాగించాలని ఏఐఎంఆర్ఏ ప్రభుత్వాన్ని కోరింది. ఫీజుల నిర్మాణంపై నిర్ణయం తీసుకునే ముందు వాణిజ్య సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేసింది.

## 'సర్' పేరుతో వికృత చేష్టలు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా సాంకేతిక లోపాలు, తప్పులు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలో సరిదిద్దాలే తప్ప, దేశ మాజీ ఉపప్రధాని ఎల్.కె. అద్వానీ, ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వంటి అత్యున్నత ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేయడం ఏ రకమైన ప్రక్షాళన అని ఆయన నిలదీశారు. పేర్లలో చిన్నపాటి స్పెల్లింగ్ పొరపాట్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడం వంటి అత్యంత సహజమైన అంశాలను కూడా పెద్ద సమస్యలుగా చిత్రీకరించడం, తాతముత్తాతల పుట్టిన తేదీలను వెతకాలంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం విడ్డూరంగా ఉందని నారాయణ మండిపడ్డారు. దేశంలో ఉన్న కోట్లాది మంది ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో ఎన్నికల సంఘం అత్యంత పారదర్శకంగా, రాజ్యాంగబద్ధమైన నిష్పక్షపాతంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయం నడిపించే ఒక 'సురభి నాటకం'లో స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ అపవిత్రమైన పావుగా మారకూడదని తీవ్ర స్థాయిలో విమర్శించారు.



దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానము మరియు
శ్రీ మాల్ మైసమ్మ అమ్మవారి దేవస్థానము
ఎల్.బి.నగర్, సరూర్‌నగర్ మం॥ రంగారెడ్డి జిల్లా
No: 44/SPASD/2026 బహిరంగ వేలం ప్రకటన తేది: 21.09.2026
సం/-. ఫౌండర్ ట్రస్టీ/ కార్యనిర్వహణాధికారి.
DIPR.NO. 10383-PP/CL/ADVT/1/2026-27 తేది: 21.09.2026

## పొన్కల్‌లో ఘనంగా బలరాం జయంతి వేడుకలు





**మామడ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో పొన్కల్ గ్రామంలో బలరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముడి చిత్రపటానికి పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతులకు బలరాముడు ఆదర్శప్రాయుడని, వ్యవసాయ రంగంలో రైతుల పాత్ర ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు.


రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణ రైతుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పొన్కల్ గ్రామ బీకేఎస్ అధ్యక్షులు చిట్యాల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు కూర్మ రవి, ప్రధాన కార్యదర్శి బొర్రన్న, పోతారం అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే వంశీకృష్ణ, రాజన్న, గంగాధర్, చంద్రయ్యతో పాటు పలువురు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని బలరాం జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

రైతుల ఐక్యత, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లోనూ కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

37(4)

నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో ఘనంగా ఏడో రోజు వినాయక నవరాత్రి ఉత్సవాలు
- చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్‌లతో సందడి..
- వినాయకుడికి 108 రకాల నైవేద్యాలు



**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఏడో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నడిమెట్ల శ్రీలత--సత్యనారాయణ దంపతులు, జిలకర రాధ--కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని, ఏడో రోజు అన్నదానానికి సహకరించిన నడిమెట్ల శ్రీలత--సత్యనారాయణ దంపతులు, జిలకర రాధ--కృష్ణ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహా అన్నదానానికి సహకరించిన దాతలను టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇక రాత్రి కాలనీ చిన్నారుల కోసం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ వేషధారణల్లో చిన్నారులు చేసిన ప్రదర్శనలు కాలనీవాసులను ఎంతగానో అలరించాయి. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. అదే విధంగా కాలనీ మహిళలు భక్తిశ్రద్ధలతో 108 రకాల ప్రత్యేక వంటకాలను తయారు చేసి శ్రీ సిద్ధి వినాయకుడికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సైండ్ల మొండయ్య, నాయకులు పుప్పాల హనుమంత్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, తిరుపతిరెడ్డి, సునీత, టి.తిరుపతి, జె.రాంకుమార్, ప్రసాద్, ఉషన్న తదితర టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు




**జన్నారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వినాయక చవితి నుండి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువజన సంఘాలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, సాం స్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండల ఆర్యవైశ్య సంఘము మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడు వద్ద శుక్రవారం సాయం త్రం 108 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ప్రతిరోజు అన్నదానాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుడిని ఎస్.ఐ ఉదయ్ కిరణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## నిర్మల్ రాజకీయాల్లో శ్రీహరి రావుకు
# నమ్మకమైన అనుచరుడు.. మంగు లింగన్న





**మామడ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూచాడి శ్రీహరిరావుకు ఎన్నో ఏళ్లుగా నమ్మిన బంటుగా, అండగా నిలుస్తున్న మంగు లింగన్నపై ప్రత్యేక కథనం నిర్మల్ రాజకీయాల్లో నాయకుడి వెంట నడిచే అనుచరులు ఎంతోమంది ఉంటారు. కానీ ఏళ్ల తరబడి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, నమ్మకాన్ని నిలబెట్టుకునే వ్యక్తులు మాత్రం కొద్దిమందే. అలాంటి వారిలో మంగు లింగన్న ఒకరిగా రాజకీయ వర్గాల్లో గుర్తింపు పొందుతున్నారు.

నిర్మల్ జిల్లాలోని మామడ మండల ప్రాంతానికి చెందిన మంగు లింగన్న, కూచాడి శ్రీహరిరావుకు నమ్మకమైన అనుచరుడిగా అనేక సంవత్సరాలుగా ఆయన వెంట కొనసాగుతున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది.

రాజకీయ పరిస్థితులు ఎలా మారినా తనకు నమ్మకమైన నాయకుడి వెంట నిలబడటం ఆయన ప్రత్యేకతగా చెప్పుకుంటున్నారు.

**యువ సమూహంతో పార్టీలో చేరిక :** ఆనాడు 2007 జనవరి 23 రోజున కూచాడి శ్రీహరిరావు తోపాటు పోన్కల్ యువకులందరితో నాటి యువ స్టార్ యూత్ అధ్యక్షుడిగా భారీ సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ లో కలిసి జాయిన్ అయ్యారు. తరువాత వచ్చిన ఎన్నికల్లో ఏప్రిల్ 11 2014 లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో మంగులింగన్న పోటీ చేసి 300కు పైగా మెజారిటీతో గెలుపొందడం జరిగింది.

**అందరిలో ఒకడిగా :** కార్యకర్తలతో సన్నిహితంగా మెలుగుతూ, ప్రజల సమస్యలను తెలుసుకోవడంలో ముందుండే మంగు లింగన్న.. నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం స్థానికంగా వినిపిస్తోంది. కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో సంబంధాలు కొనసాగించడంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని అనుచరులు చెబుతున్నారు.

"పదవులు, పరిస్థితులు మారినా నమ్మకం మారకూడదు" అనే విధంగా శ్రీహరిరావుతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్న మంగు లింగన్న ప్రయాణం.. రాజకీయాల్లో విశ్వాసం, విధేయతకు ఒక ఉదాహరణగా ఆయన సన్నిహితులు అభివర్ణిస్తున్నారు. నాయకుడి కోసం కష్టకాలంలోనూ నిలబడే కార్యకర్తలే రాజకీయ బలానికి పునాది. ఆ కోణంలో చూస్తే కూచాడి శ్రీహరిరావుకు మంగు లింగన్న లాంటి నమ్మకమైన వ్యక్తి అండగా ఉండటం ప్రత్యేకంగా చెప్పుకోదగిన అంశం.

రాబోయే రోజుల్లో నిర్మల్ రాజకీయాల్లో మంగు లింగన్న పాత్ర ఏ విధంగా కొనసాగుతుందో చూడాలి.

# పారిశుధ్య కార్మికులకు వేతన రోదనలు




**మంచిర్యాలరూరల్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం చెమటోడ్చే పారిశుధ్య కార్మికుల జీవితాల్లో మాత్రం ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజువారీ కార్మికులుగా పనిచేస్తున్న 45 మంది పారిశుధ్య సిబ్బందికి రెండు నెలలుగా వేతనాలు అందలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో చెత్త పేరుకుపోకుండా చూసే కార్మికుల ఇళ్లలో మాత్రం ఆర్థిక కష్టాలు పేరుకుపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లించే విధానం ఉన్నప్పటికీ, ఈసారి రెండు నెలల వేతనాలు కూడా పూర్తిగా అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. రోజుకు రూ.575 చొప్పున వేతనం అందుతున్న నేపథ్యంలో రెండు నెలలకు ఒక్కో కార్మికుడికి సుమారు రూ.34,500 రావాల్సి ఉంది. అయితే ఒక్క నెల వేతనం మాత్రమే చెల్లిస్తామని అధికారులు తెలిపినట్లు కార్మికులు పేర్కొంటున్నారు. రెండు నెలల బకాయి ఉండగా ఒక్క నెల జీతంతోనే కుటుంబాన్ని నెట్టుకురావాలంటే ఎలా సాధ్యమని వారు ప్రశ్నిస్తున్నారు.

- పిల్లల ఫీజులా? ఇంటి ఖర్చులా? వైద్య ఖర్చులా?

వేతనం ఆలస్యం కావడంతో పిల్లల స్కూల్ ఫీజులు, నిత్యావసరాలు, కుటుంబ ఖర్చులు,అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారిందని కార్మికులు చెబుతున్నారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అదనపు ఖర్చులు ముందున్నాయని,చేతిలో డబ్బులు లేక కుటుంబ అవసరాలు తీర్చుకోవడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పారిశుద్ధ్యంపై శ్రద్ధ..

కార్మికుల వేతనాలపై ఎందుకు కాదు?

మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు కార్మికుల సేవలు కీలకమైన ప్పటికీ, వారి వేతనాలు మాత్రం సమయానికి అందకపోవడం పట్ల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే కార్మికుల కుటుంబాల ఆర్థిక ఆరోగ్యాన్ని ఎవరు పట్టించుకుంటారు? అని కార్మికులు ప్రశ్నిస్తు న్నారు. వేతనాలు ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? నిధుల సమస్యా? పరిపాలనా జాప్యమా? లేక చెల్లింపుల ప్రక్రియలో మరేదైనా కారణమా? అనే దానిపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

-"మా శ్రమకు సమయానికి జీతమే కావాలి"

తమకు అదనపు ప్రయోజనాలు ఏమీ అవసరం లేదని, చేసిన పనికి రావాల్సిన వేతనం సమయానికి చెల్లిస్తే చాలని కార్మికులు హితవు పలుకుతున్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను వెంటనే పూర్తిగా చెల్లించి, ఇకపై ప్రతి నెలా వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌తో పాటుగా మేయర్‌ను వారు కోరుతున్నారు.

# 24న కీలక సమావేశం.. జేబీసీసీఐ-XII భవిష్యత్తు తేలేనా?

**పే- అప్‌గ్రేడేషన్‌పై డీపీఈ అభ్యంతరాలు.. - కోల్ ఇండియా, సింగరేణి వేతన ఒప్పందంపై ఉత్కంఠ**




**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కోల్ ఇండియాతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లోని నాన్-ఎగ్జిక్యూటివ్ కార్మికులు, ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ వేతన ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగుతోంది. జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ-XII (జేబీసీసీఐ-XII) ఏర్పాటు, తదుపరి వేతన చర్చల ప్రారంభానికి సంబంధించి ఈ నెల 24న జరగనున్న కీలక సమావేశంపై దేశవ్యాప్తంగా బొగ్గు కార్మిక వర్గాల దృష్టి కేంద్రీకృతమైంది. కోల్ ఇండియాలోని నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులతో పాటు సింగరేణి సంస్థలోని సంబంధిత ఉద్యోగులకు కూడా జేబీసీసీఐ--XII ద్వారా కుదిరే 12వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండటంతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. దేశంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సీఎండీలు పాల్గొనే ఈ సమావేశంలో జేబీసీసీఐ--XII ఏర్పాటుపై స్పష్టత రావడంతో పాటు వేతన ఒప్పంద ప్రక్రియ ముందుకు సాగే అంశంపై కూడా కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని కార్మిక వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

**జేబీసీసీఐ--XII ఏర్పాటుపై ఉత్కంఠ**

జేబీసీసీఐ--XII ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కోల్ ఇండియా ఇప్పటికే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపినప్పటికీ, తుది అనుమతిపై ఇప్పటివరకు స్పష్టత రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కోల్ ఇండియాతో పాటు సింగరేణిలో పనిచేస్తున్న నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల తదుపరి వేతన సవరణ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై ఆసక్తి నెలకొంది.

**01-07-2026 నుంచే కొత్త వేతన ఒప్పందం**

కోల్ ఇండియాలో నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు అమలులో ఉన్న ఎన్‌సీడబ్ల్యూఏ-XI కాలపరిమితి 30-06-2026తో ముగిసింది. దీంతో తదుపరి 12వ వేతన ఒప్పందం 01-07-2026 నుంచి అమలులోకి రావాల్సి ఉంది. ఐదేళ్ల వేతన ఒప్పంద విధానంలో భాగంగా కొత్త ఒప్పందానికి జేబీసీసీఐ-XII ఏర్పాటు కీలకమైన ముందడుగు. ఈ వేతన ఒప్పందం కోల్ ఇండియా పరిధిలోని నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకే పరిమితం కాకుండా, జేబీసీసీఐ పరిధిలోని సింగరేణి కాలరీస్ కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు కూడా వర్తించాల్సి ఉంది. దీంతో తెలంగాణలోని సింగరేణి ప్రాంతాల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు కూడా జేబీసీసీఐ-XII ఏర్పాటును, తదుపరి వేతన చర్చలను ఆసక్తిగా గమనిస్తున్నారు.

**- 2017 పే నిర్మాణమే మరో కీలక అంశం**

ఇదిలా ఉండగా, 2017లో కోల్ ఇండియాలో అమలు చేసిన సవరించిన అధికారుల పే నిర్మాణానికి సంబంధించిన అంశం ప్రస్తుతం మరో ప్రధాన సమస్యగా మారినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ-1 నుంచి ఈ-5 పే స్కేళ్లలోని అధికారులకు కల్పించిన అదనపు ఇంక్రిమెంట్ లేదా తదుపరి పే స్కేల్‌కు సంబంధించిన పే అప్‌గ్రేడేషన్ అంశంపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ విధానం నిర్దేశిత డీపీఈ నిబంధనలకు అనుగుణంగా లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారుల వేతన నిర్మాణానికి సంబంధించిన అంశంపై స్పష్టత రావాల్సిన అవసరం ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారం కాకపోతే తదుపరి ఎగ్జిక్యూటివ్ పే రివిజన్ ప్రక్రియపై కూడా దాని ప్రభావం ఎలా ఉంటుందన్న చర్చ కొనసాగుతోంది.

**01-01-2027 నుంచి ఎగ్జిక్యూటివ్‌ల పే రివిజన్**

మరోవైపు కోల్ ఇండియాలో ఎగ్జిక్యూటివ్ అధికారుల ప్రస్తుత పే రివిజన్ 2017లో అమలులోకి వచ్చింది. పదేళ్ల వ్యవధిని పరిగణనలోకి తీసుకుంటే తదుపరి ఎగ్జిక్యూటివ్ పే రివిజన్ 01-01-2027 నుంచి అమలులోకి రావాల్సి ఉంది. అంటే నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల 12వ వేతన ఒప్పందం 01-07-2026 నుంచి, ఎగ్జిక్యూటివ్‌ల తదుపరి పే రివిజన్ 01-01-2027 నుంచి అమలుకు రావాల్సిన పరిస్థితి ఉంది. అయితే 2017లోని అధికారుల పే నిర్మాణంలోని పే అప్‌గ్రేడేషన్ అంశంపై డీపీఈ అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఎగ్జిక్యూటివ్‌ల తదుపరి పే రివిజన్‌కు ముందు ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందన్నది కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

**- కోల్ ఇండియా.. సింగరేణి ఉద్యోగుల్లో ఆసక్తి**

జేబీసీసీఐ--XII ఏర్పాటులో జాప్యం కొనసాగితే దాని ప్రభావం కోల్ ఇండియా, సింగరేణి రెండింటిలోని నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల తదుపరి వేతన ఒప్పంద ప్రక్రియపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే 01-07-2026 నుంచి కొత్త వేతన ఒప్పందం అమలులోకి రావాల్సి ఉండటంతో, గడువు ప్రారంభమైనప్పటికీ చర్చల ప్రక్రియ ముందుకు సాగకపోవడం ఉద్యోగ వర్గాల్లో ఆందోళనకు కారణమవుతోంది. ముఖ్యంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు కూడా జేబీసీసీఐ--శ×× పరిధిలోని 12వ వేతన ఒప్పందంపై ఆశలు పెట్టుకున్నారు. కొత్త వేతన ఒప్పందం ద్వారా వేతనాలు, అలవెన్సులు, ఇతర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చలు జరగాల్సి ఉండటంతో జేబీసీసీఐ--శ×× ఏర్పాటే ప్రస్తుతం కీలక అంశంగా మారింది.

**- 24వ తేదీ సమావేశం తర్వాత స్పష్టత వచ్చేనా?**

ఒకవైపు 01-07-2026 నుంచి అమలులోకి రావాల్సిన నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల 12వ వేతన ఒప్పందం, మరోవైపు 01-01-2027 నుంచి అమలులోకి రావాల్సిన ఎగ్జిక్యూటివ్‌ల తదుపరి పే రివిజన్.. ఈ రెండు కీలక పరిణామాల మధ్య 24న జరగనున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. జేబీసీసీఐ-XII ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతి లభిస్తుందా? కోల్ ఇండియా, సింగరేణి నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల 12వ వేతన ఒప్పంద చర్చలకు మార్గం సుగమం అవుతుందా? అధికారుల పే అప్‌గ్రేడేషన్‌పై డీపీఈ అభ్యంతరాలకు పరిష్కారం లభిస్తుందా? 01-01-2027 నుంచి అమలులోకి రావాల్సిన ఎగ్జిక్యూటివ్ పే రివిజన్‌పై తదుపరి చర్యలు ఏమిటి? అన్న అంశాలపై 24వ తేదీ సమావేశం అనంతరం మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో కోల్ ఇండియా, సింగరేణి సంస్థల్లోని వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు ఈ కీలక సమావేశం నిర్ణయాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నిర్మల్ ఉత్సవ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**మామడ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణంలో నిర్వహించిన ఉత్సవ కమిటీ సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, భక్తులు మరియు ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## యువ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**మామడ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** యువ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం పొన్కల్‌లో యువ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు భక్తులు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సమాజ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువ గంగపుత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**మామడ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** పొన్కల్‌లో శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరాం యూత్ సభ్యులు మాట్లాడుతూ సేవాభావంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సహకరించారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు టీఎన్జీవో నేతల జన్మదిన శుభాకాంక్షలు

**ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి**



**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు సోమవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ.. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంక్షేమానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనకరంగా ఉండే సమర్థవంతమైన ఈహెచ్ఎస్ విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. టీఎన్జీవో నాయకుల వినతిపై ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సానుకూలంగా స్పందిస్తూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, తిరుపతి, రామ్ కుమార్, సత్యనారాయణ, నరేందర్, అంజయ్య, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణికి 58 దరఖాస్తులు అందాయి

-- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో)
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదు లు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి చేన్నయ్య, దేవ సహాయం,



లతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు. సీఎం ప్రజావాణి ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాకు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ......, ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని సంబంధిత శాఖకు పంపించి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. స్వీకరించిన వినతులు, ఆర్జీలకు సంబంధించిన పురోగతి, పరిష్కార వివరాలను సంబంధిత ఆర్జీదారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సమస్యను పరిష్కరించడం సాధ్యం కాని సందర్భాల్లో అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ నివేదిక రూపొందించి, ఆ విషయాన్ని కూడా సంబంధిత ఆర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ ఆలయాలను దర్శించుకున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

గద్వాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్దన్ దంపతులు సోమవారం ఆలంపూర్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలంపూర్‌కు చేరుకున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్దన్ దంపతులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్





బాషా షేక్,ఆలయ అధికారులు మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,మేళతాళాల మధ్య బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలోకి తీసుకెళ్లారు.ముందుగా సిఎస్ దంపతులు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, అనంతరం బాలబ్రహ్మేశ్వర స్వామివారి అభిషేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు ఆలయాల క్షేత్ర విశిష్టత,చారిత్రక ప్రాశస్త్యం గురించి వారికి వివరించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తిరెడ్డి,ఆలంపూర్ తహసీల్దార్ ప్రభాకర్,ఆలయ అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ మధు మోహన్ ఆదేశం

గద్వాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నిబంధనల మేరకు పరిశీలించి,సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్



అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు అదనపు కలెక్టర్లు మధు మోహన్,నర్సింగరావులకు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ,ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా,నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఫిర్యాదుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సిబ్బంది ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు కావాలి

-- వచ్చే నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదైన సిబ్బందికే వేతనాలు
-- శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలు

నాగర్ కర్నూల్
సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి బ్యూరో)
నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)లో తప్పనిసరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. మండల, డివిజన్, క్లస్టర్, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగిని ఎఫ్ఆర్ఎస్ పరిధిలోకి,తీసుకురావాలని, సిబ్బంది నమోదు ప్రక్రియను ఈ నెలలోపు పూర్తి చేయాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులనుఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ హాజరు ఏర్పాట్లు అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం లతో కలిసి సమీక్ష సమావేశాన్నినిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ . అన్ని శాఖల సిబ్బంది హాజరు, వాస్తవ సిబ్బంది సంఖ్యను ఖచ్చితంగా నిర్ధారించేందుకు ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని శాఖల్లో సిబ్బంది ఇంకా ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు తెలిపారు. ఆయా శాఖల



అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, ఎఫ్ఆర్ఎస్‌లో నమోదైన ఉద్యోగుల సంఖ్యను పరిశీలించాలని సూచించారు. నమోదు కాని సిబ్బందిని వెంటనే ఎఫ్ఆర్ఎస్ పరిధిలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవన తదితర శాఖలు ఇప్పటికే తమ శాఖలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను వినియోగిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన శాఖల సిబ్బంది అందుబాటులో ఉన్న ఈ-ఎస్‌పీఎస్ ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థను ఉపయోగించి హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదులో సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు ఈ డి ఎం తో సమన్వయం చేసుకుని వెంటనేపరిష్కరించుకోవాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు, హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి శాఖ అధికారి బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.వచ్చే నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు కాని సిబ్బంది వివరాలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదయ్యే హాజరుకు అనుగుణంగా వేతన చెల్లింపులపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎఫ్ఆర్ఎస్ ఆధారిత హాజరు నమోదును క్రమబద్ధీకరించాలని, అధికారులు తమ పరిధిలోని సిబ్బంది హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# మఖ్తల్ మళ్లీ మఖస్థల్ గా మారబోతుంది

-పురాతన శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,
సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ పట్టణంలో పురాతన ఆలయాలు వెలుగులోకి రావడం, ప్రజల్లో రోజురోజుకు భక్తి



ఆధ్యాత్మికత పెరుగుతున్నది చూస్తుంటే మఖ్తల్ కాస్త ఆనాడు మునులు,ఋషులు, వేదపండితులచే పిలవబడిన మఖస్థల్ గా మారబోతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ఖానాపూర్ రోడ్డు తిరుమలయ్య చెరువు సమీపంలో గల అతి పురాతనమైన శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో నెల రోజులుగా నిర్విరామంగా శ్రమించి పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 12న శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయ సంప్రోక్షణ పూజ నిర్వహించి ప్రజలకు, భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం జరిగింది. యజ్ఞ యాగాలు జరిగిన ఈ ప్రాంతంలో అతి పురాతనమైన శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయం తిరిగి మళ్లీ వెలుగులోకి వచ్చిన సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆలయ అర్చకులు,వేద పండితులు విద్వాన్ కే.రాఘవేంద్ర చార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి వాకిటి శ్రీహరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అర్చకులు,వేద పండితులు విద్వాన్ కే.రాఘవేంద్ర చార్యులు ఆలయ చరిత్రను మంత్రి వాకిటి శ్రీహరికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పూర్వం యజ్ఞయాగాలకు కేంద్రమైన మన మఖ్తల్ ప్రాంతంలో ఇలాంటి అపురూపమైన అతి పురాతనమైన ప్రశాంత వాతావరణము కలిగిన ఆలయాలకు పూర్వవైవం రావడం,రోజురోజుకు ప్రజల్లో భక్తి భావం పెరగడం చూస్తుంటే పూర్వం ఈ ప్రాంతంలో భక్తి,ఆధ్యాత్మికతను ప్రజల్లో పెంపొందించేందుకు





ఎందరో మునులు,ఋషులు వేద పండితులు అనునిత్యం యజ్ఞ యాగాలు చేస్తూ ఉండేవారని అందుకే ఈ ప్రాంతాన్ని (మఖస్థల్) యజ్ఞం స్థలంగా పేరుగాంచిన మన మఖ్తల్ కాస్త మఖస్థల్ గా మారబోతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శ్రీ బండ తిరుమలయ్య ఆలయం ప్రశాంత వాతావరణంలో ఒక చక్కటి వైబ్రేట్ నెలకొల్పడం అద్భుతంగా భావించవచ్చు అన్నారు. ఈ ప్రాంతంలో ఇంత అద్భుతమైన ఆలయం ఉందని, ఇప్పటివరకు తనకు తెలియదని ఆలయాన్ని గర్భగుడిలో స్వామివారి యొక్క మూర్తిని చూడగానే ఆశ్చర్యపోయానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఏది ఏమైనా గత రెండు సంవత్సరాల కాలం నుండి మఖ్తల్ పట్టణ కేంద్రంలో తాతల సహకారంతో ఎన్నో పురాతన ఆలయాలు వెలుగులోకి వస్తున్నాయని ఆలయాల చరిత్రను తెలియని వారు తెలుసుకొని ఆలయాలను సందర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని పురాతన ఆలయాలను వెలుగులోకి తీసుకురావడంలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని మంత్రి అన్నారు. అనంతరం అర్చకులు కే.రాఘవేంద్ర చార్యులు శ్రీ బండ తిరుమలయ్య స్వామి వారి ఉత్సవాల సౌకర్యార్థం కొంత భూమిని కోరగా ఆలయ భూమితో పాటు సంబంధిత అధికారులతో చర్చించి వారి కోరిన విధంగానే స్వామివారికి భూమిని కేటాయించేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

విగ్రహావిష్కరణలో పాల్గొన్న నేరడగం, బిజ్వార్ స్వామిజీలు
స్వామి వివేకానంద భావాలను యువత పునికిపుచ్చుకోవాలి:మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,
సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ చేసుకోవడం చాలా సంతోషమని భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద యొక్క భావాలను గుణగణాలను శీల స్వభావాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక స్వామి వివేకానంద చౌరస్తాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇనుప కండరాలు ఉక్కు నరాలతో వజ్రతుల్యమైన మనస్సు కలిగిన యువత వల్లే దేశం నిర్మాణం సాధ్యమవుతుందని ఆ దిశగా అందరు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకాగ్రతతో నేటి నరేంద్రుడు ప్రధాని నరేంద్ర మోడీ గారు సూచించిన వికసిత భారత్ 2047 లక్ష్యంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు రాంబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శాలతోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రారంభమైందని నాటి నుండి నేటి వరకు దేశంలో నెలకొన్న ఎన్నో





స్వామి వివేకానంద విగ్రహాన్ని నేరేడగం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్దలింగ మహాస్వామి,బిజ్వార్ శ్రీ అంబాత్రేయ క్షేత్రం త్రిశక్తి పీఠం పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,ఎంపీడీకే అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య ఆవిష్కరించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, స్వామీజీలు, ఎంపీడీకే అరుణ స్వామి వివేకానంద విగ్రహానికి గజమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం స్వామి వివేకానంద చౌరస్తా శిలాఫలకాన్ని ప్రారంభించి నేటి నుండి ఈ చౌరస్తా స్వామి వివేకానంద చౌరస్తాగా నామకరణం చేశారు. మఖ్తల్ పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ చేసుకోవడం చాలా సంతోషమని భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద యొక్క భావాలను గుణగణాలను శీల స్వభావాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. స్వామి వివేకనంద చెప్పిన సామాజిక విద్యా సమస్యలపై ఏబీవీపీ నిరంతరంగా పోరాటం చేస్తుందని అలాంటి విద్యార్థి సంఘంతో విద్యార్థి లోకమంతా కలిసి నడవాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద విగ్రహా ఆవిష్కరణ అనంతరం సభాధ్యక్షులు అంజిరెడ్డి గారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.
అనంతరం వివేకానంద విగ్రహ ఆవిష్కరణ వారోత్సవాల్లో భాగంగా క్రీడా పోటీలను నిర్వహించిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం స్వామీజీలకు మంత్రివర్యులకు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర అధ్యక్షులు అంజిరెడ్డి,రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్, నగర కార్యదర్శి వంశి సంయుక్త కార్యదర్శి వినయ్ మీడియా ఇంచార్జ్ శరణ్ సందీప్,నవీన ఆనంద్,నాని,అక్షయ,సుమశ్రీ,మాయ,సాయి, వర్షిని వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## 'పాలమూరు'పై కేటీఆర్‌కు నైతిక హక్కు లేదు

వనపర్తి, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి):
పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోని కేటీఆర్ ఇప్పుడు వాటిపై మాట్లాడటం హాస్యాస్పదమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. సీఎల్పీ మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన మాట్లాడారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని మేఘారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ దాదాపు 40 శాతం పనులే పూర్తయ్యాయని, భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ తదితర పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలపై కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఎన్నికల ముందు మోటార్లు ప్రారంభిస్తున్నామంటూ హడావుడి చేశారని, కార్యక్రమం ముగిసిన తర్వాత అవి నిలిచిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయిస్తోందన్నారు. పెబ్బేరుకు వచ్చిన కేటీఆర్ మానవపాడు తహసీల్దార్ కార్యాలయా




నికి నిప్పు పెట్టిన ఘటన, పెబ్బేరు సంత స్థలాల ఆక్రమణలు, కృష్ణా నది ఇసుక తరలింపు వంటి అంశాలపై కూడా మాట్లాడాలని మేఘారెడ్డి డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాకుండా వాస్తవాలపై మాట్లాడాలని అన్నారు. 2023 ఎన్నికల నుంచి జరిగిన వివిధ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తమ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.

## జూరాల నీటిపై 'జల' పోరు

- నీళ్లున్నా.. పంటలు ఎండుతున్నాయ్!
- రైతులను ఆగం చేయొద్దు.. ఆదుకోండి
- మిగిలిన 7 టీఎంసీలు రైతులకు ఇవ్వాలి: నిరంజన్‌రెడ్డి
- జూరాల ముట్టడికి వెళ్తుండగా గృహ నిర్బంధం

వనపర్తి, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి): జూరాల ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిలో తాగునీటి అవసరాలు పోను మిగిలిన నీటిని సాగుకు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జూరాల ముట్టడికి వెళ్తున్న తనను పోలీసులు వ్యవసాయ క్షేత్రంలో అదుపులోకి తీసుకుని వనపర్తిలో గృహనిర్బంధం చేశారని తెలిపారు. రైతుల కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం శోచనీయమన్నారు. గృహ నిర్బంధంలో ఉన్న ఆయన సోమవారం ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్, ఎస్ఈ తదితర అధికారులతో నీటి లభ్యతపై చర్చించారు. జూరాలలో సుమారు 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, తాగునీటి అవసరాలకు సుమారు 2 టీఎంసీలు అవసరమవుతాయని చెప్పారు. మిగిలిన 7 టీఎంసీలను సాగునీటికి విడుదల చేయాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి:



నీటి లభ్యతపై ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. నికరంగా లభించే నీటిని ఆరుతడి పంటలకు అందించాలని కోరారు. కృష్ణారావు, శ్రీహరి నియోజకవర్గాల్లో వరి సాగు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతుల పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కరెంటు కోతలతో మోటార్లు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. 'కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ తెచ్చిన కరువు' అంటూ ప్రభుత్వంపై నిరంజన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆలమట్టిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీటి కోసం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ కోతలతో రైతుల మోటార్లు మరమ్మతులకు గురవుతున్నాయని అన్నారు.

పాలమూరుకు నీళ్లపై నిర్లక్ష్యమెందుకు?

శ్రీశైలం నుంచి సుమారు 670 కిలోమీటర్ల దూరంలోని కుప్పం ప్రాంతానికి నీటిని తరలించే చర్యలు చేపడుతున్నప్పుడు, పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆలమట్టిలో నీటి లభ్యత ఉందని, అక్కడి నుంచి సాగునీరు తీసుకొచ్చే అవకాశాలను పరిశీలించాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసు అరెస్టులతో రైతుల సమస్యలపై తమ పోరాటాన్ని ఆపలేరన్నారు.



## దేవుడి మాన్యం భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయాలి

23 గుంటల భూమి కబ్జాకు గురైందని ప్రజావాణిలో ఫిర్యాదు




**పర్వతగిరి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని సర్వే చేసి, హద్దులు నిర్ణయించి సంరక్షించాలని కోరుతూ దేవస్థానం సభ్యులు మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దేవస్థానానికి సంబంధించిన సర్వే నంబర్లు 932, 933, 934లో మొత్తం 4 ఎకరాల 5 గుంటల భూమి ఉండాల్సి ఉండగా, భూమిపై అనుమానం రావడంతో దేవస్థానం సభ్యులు ఇటీవల కొలతలు వేయించినట్లు తెలిపారు. కొలతల్లో 3 ఎకరాల 22 గుంటల భూమి మాత్రమే ఉన్నట్లు తేలిందని, మిగిలిన 23 గుంటల భూమి కనిపించకపోవడంతో కొందరు వ్యక్తులు ఆక్రమించి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. దేవస్థానానికి చెందిన మాన్యం భూమి కావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి, అసలు విస్తీర్ణాన్ని నిర్ధారించి, భూమికి స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని వారు ప్రజావాణిలో కోరారు. దేవస్థానం భూమిని రక్షించేందుకు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవస్థానం సభ్యులు, వేణుగోపాల స్వామి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పరకాల కాంగ్రెస్ నాయకులు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** హనుమకొండలోని నయీంనగర్ మూడు చింతల్‌లో శ్రీ గజానన ఉత్సవ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్, విగ్రహ గౌరవ అధ్యక్షుడు సోదా రామకృష్ణ, 53వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్, సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఏకు రాజు, నాయకులు బొచ్చు జెమిని, ఆనంద్‌రెడ్డి, చంద్రమౌళి, వెంకటరమణ, మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి..

– విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి..



**పరకాల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. బాపూజీ 14వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించి గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరంగల్ పట్టణంలో నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మెండు రవీందర్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాసని దయాకర్, శ్రీనివాస్ చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు దార్న వేణుగోపాల్, మార్కండేయ చిట్స్ అధ్యక్షుడు రాచర్ల అశోక్,ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు డాక్టర్ మంత్రి కాశయ్య, దుంపేటి నాగరాజు, స్థానిక కౌన్సిలర్ పోరండ్ల మౌనిక వేణు, మాజీ కౌన్సిలర్ చిదురాల దేవేందర్, దార్న కుమారస్వామి,తౌటమ్ మధు, భాస్కర్, సామంతుల రాజేందర్, ఆడెపు కుమారస్వామి, దాసరి రమేష్, మంతెన సంతోష్, పల్నాటి రాజేందర్, సతీష్ పాల్గొన్నారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..



**పరకాల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ బాపూజీ ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యుడు మడికొండ సంపత్ కుమార్, నాయకులు బొచ్చు జితేందర్, ఉడుత సుమన్, భాషబోయిన తిరుపతి, మిత్రులు ఒంటేరు గోపి, ఒంటెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడపొద్దు..

- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 150 మందికి కౌన్సెలింగ్.. - ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడంలో భాగంగా హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన సుమారు 150 మంది వాహనదారులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, చట్టపరమైన పరిణామాలపై వారికి అవగాహన కల్పించారు. మద్యం సేవించిన అనంతరం వాహనం నడపకుండా ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికులు, పాదచారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. మైనర్లను వాహనాలు నడిపేందుకు అనుమతించవద్దని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. "మద్యం సేవించి వాహనం నడపవద్దు.. సురక్షితంగా ప్రయాణించండి.. ప్రాణాలను కాపాడుకోండి" అని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ నవీన్‌కుమార్, ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ అరుణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులు పాల్గొన్నారు.

# పెద్దమడూరులో భక్తిప్రపత్తులతో గణనాథుడికి కుంకుమార్చన

– కన్నులపండువగా సిద్ధి వినాయకుడి నవరాత్రోత్సవాలు
– సామూహిక పూజల్లో విశేషంగా పాల్గొన్న మహిళలు



**దేవరుప్పుల, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి.సోమవారం వినాయక మండపం వద్ద మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారికి సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తిభావంతో కుంకుమ,వివిధ రకాల పుష్పాలతో విశేష పూజలు చేసి తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని స్వామివారిని భక్తిప్రపత్తులతో ప్రార్థించారు.కుంకుమార్చన, భక్తుల నామస్మరణతో మండప ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.పూజా కార్యక్రమాల అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు దిగోజు కిషోర్ కుమార్, పెండెల దశరథ, పెండెల సత్యనారాయణ, రుద్రోజు యాకాంతం, ముత్యాల యాదయ్య, ముత్యాల నరేష్, చౌడబోయిన కనకరాజు, బొంత రాజు, పోకల రాజు, చేకూరి అనిల్ తదితరులతో పాటు మహిళలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంపై నిర్వాహకులకు పోలీసుల సూచనలు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** పోచన్నపేట గ్రామంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ ఫిరోజ్ అధ్యక్షతన వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొని, వినాయక నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు మరియు ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.నిమజ్జనం సమయంలో చెరువులు, నీటి ప్రాంతాల్లో లోతు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ దిగరాదని, విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాలపై చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలను ప్రయాణించనివ్వకూడదని తెలిపారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, అసభ్యంగా నృత్యాలు చేయడం, ఇతరులతో ఘర్షణలకు దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, పోలీసులకు సహకరిస్తూ నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఫిరోజ్, జీపీవో, గ్రామ పెద్దలు మరియు సుమారు 30 మంది వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి





### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** పజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్చువల్ విధానంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సూచనలు చేశారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు మొత్తం 298 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అర్జీలు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీవో మేన శీను, సీపీవో సత్యనారాయణరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన డిటిఓ గంద్రత్ కవితకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పుల బిక్షపతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాకు నూతనంగా డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్(డిటిఓ)గా బాధ్యతలు స్వీకరించిన గంద్రత్ కవితను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి సోమవారం కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ..నూతన బాధ్యతల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ప్రజల సమస్యలను సాను కూలంగా పరిష్కరించే దిశగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పరిపాలన అందిస్తూ ములుగు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు రియాజ్ మీర్జా,ములుగు మాజీ ఉప సర్పంచ్ ఎల్లావుల అశోక్, ములుగు మున్సిపల్ కౌన్సిలర్ కేశెట్టి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గందే శ్రీను,నల్లెల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

జంగాలపల్లి సర్పంచ్ ముడుతనపల్లి మోహన్

**ములుగు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అని జంగాలపల్లి సర్పంచ్ ముడుతనపల్లి మోహన్ అన్నారు.గణపతి నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగు మండలం

జంగాలపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ముడుతనపల్లి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పవిత్ర అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించి, సుఖసంతోషాలు ప్రసాదించాలని,గణపతి దేవుని ఆశీస్సులు జంగాలపల్లి గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి, గణపతి ఆశీస్సులు పొందారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతతో, భక్తి భావంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల మానస కిషోర్, మాజీ సర్పంచ్ నలుబోలు శ్రీధర్,వార్డు సభ్యులు జున్నుతుల సుమన్ రెడ్డి,బండి రమాదేవి,ఇప్ప విజయ--మోహన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సింగరాజుపల్లిలో స్వాతి ఎలక్ట్రికల్స్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**దేవరుప్పుల, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు, రైతులకు అవసరమైన ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ సామగ్రి స్థానికంగానే అందుబాటులో ఉండేలా వ్యాపారాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు.మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ధరావత్ తండా మాజీ సర్పంచ్ భానోత్ గేమా నాయక్ ఏర్పాటు చేసిన శ్రీ స్వాతి ఎలక్ట్రికల్ హార్డ్‌వేర్ అండ్ వైండింగ్ దుకాణాన్ని సోమవారం ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఏల సుందర్, వంగ అర్జున్, నవీన్ నాయక్, పానుగంటి కృష్ణ, మేకపోతుల నరసింహ, కత్తుల సోమిరెడ్డి, కొమ్ము రాములు, గోపాల్ దాస్ మల్లేష్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎస్ఏ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా దుప్పటి సుజయ్ రణదేవ్..



**పరకాల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** తెలంగాణ న్యాయ విద్యార్థుల సంఘం (టీఎల్ ఎస్ఏ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పరకాల పట్టణా నికి చెందిన న్యాయ వాది దుప్పటి సుజయ్ రణదేవ్ నియ మితుల య్యారు. టీఎల్ఎస్ఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బలునాయక్ ఆదేశాల మేరకు ఆయన నియామకం జరిగినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాత్విక్ తెలిపారు. ఈ సందర్భంగా సుజయ్ రణదేవ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభ్యున్నతి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయ విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య లపై పోరాడుతామని పేర్కొన్నారు. పేదలు, పీడిత వర్గాలు, మారుమూల ప్రాంతాల ప్రజలకు న్యాయ హక్కులపై అవగా హన కల్పించి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.


## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

– ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్రీదేవి, సావిత్రి
– సింగరాజుపల్లి, కామారెడ్డిగూడెం గ్రామాల్లో పోషణ మాసం



**దేవరుప్పుల, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి):** పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేయవచ్చని ఐసీడీఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి,సావిత్రి సూచించారు. మండలంలోని సింగరాజుపల్లి, కామారెడ్డిగూడెం గ్రామాల్లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రక్తహీనత నివారణపై గర్భిణీలు బాలింతలు తల్లులకు అవగాహన కల్పించారు.చిన్నారులు, గర్భిణులు,బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని, అందుబాటులో ఉండే కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం ద్వారా ఐరన్, కాల్షియం విటమిన్లు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ అనిల్ అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## వృథాగా తాగునీరు.. నిర్లక్ష్య ధోరణిలో అధికారుల తీరు!



**మంగపేట, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావంతో పలు ప్రాంతాల్లో ప్రజలు చుక్క నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు గ్రామ పంచాయితీ అధికారుల అలసత్వం మరియు పైప్‌లైన్ లీకేజీల వల్ల వేలాది లీటర్ల శుద్ధమైన తాగునీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తోంది. మంగపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో పైప్ లైన్ లీకేజి వలన నీరు భారీగా పారుతూ త్రాగునీరు కలుషితమవుతోంది. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని ప్రచారం చేసే సంబంధిత అధికారులు, ఇలా బహిరంగంగా నీరు నేలపాలవుతున్నా పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా ఇటీవల నిర్మించిన డబుల్ లైన్ రోడ్డు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని, సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, పైప్‌లైన్ లీకేజీ నివారించి, తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## వినాయక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ నగర్‌లో రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి నిర్వహించిన పూజా



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించి మెమెంటోలు అందజేశారు. చిన్నారులను అభినందిస్తూ భక్తి, సాంస్కృతిక కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఆకుల నాగయ్య, ప్రశాంత్, హేమంత్, యశ్వంత్, రైజింగ్ యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వినాయక పూజలు

నల్లగొండ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి నిర్వహించిన పూజా



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### శాలిగౌరారం డిప్యూటీ తహసీల్దార్ గా మొగిలి విజయ్ శేఖర్



నల్లగొండ సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి): శాలిగౌరారం మండల నూతన డిప్యూటీ తహసిల్దార్ గా మొగిలి విజయ్ శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో నేరేడుగొమ్ము తహసిల్దార్ కార్యాలయంలో డీటీగా విధులు నిర్వర్తించి డిప్యూటేషన్ పై శాలిగౌరారం మండల డీ.టి గా వచ్చారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన డీ.టీ విజయ్ శేఖర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

### వినాయక నిమజ్జన కార్యక్రమం లో డీజేలకు అనుమతి లేదు

అతిక్రమించినచో కఠిన చర్యలు: శాలిగౌరారం ఎస్ఐ పి.బాబు

నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి): వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని శాలిగౌరారం ఎస్ ఐ పి. బాబు సూచించారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఎస్ ఐ బాబు మాట్లాడుతూ గణేశ్ మండపాల్లో డీజే సౌండ్ సిస్టం,భారీ శబ్దం చేసే బాక్సులకు అనుమతి లేదని స్పష్టం చేశారు.వినాయక నిమజ్జన కార్యక్రమం లో నిబంధనలు ఉల్లంఘిస్తే డీజే సౌండ్ సిస్టంలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ ఐ కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## బాపూజీ సేవలకు జాతీయ గుర్తింపు కల్పించాలి

**హైదరాబాద్‌లో స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలి**

**జలదృశ్యం మార్గానికి 'కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్'గా నామకరణం చేయాలి**

**పాఠ్యపుస్తకాల్లో బాపూజీ జీవిత చరిత్రను చేర్చాలి**

**చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, త్యాగాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత కోరారు.బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలు డిమాండ్లను ఆయన వెల్లడించారు.హైదరాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేసి,ఆయన జీవిత ప్రస్థానం, స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం,సామాజిక ఉద్యమాలు,ప్రజాసేవకు సంబంధించిన చరిత్రను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.బాపూజీ నివాసమున్న జలదృశ్యం మార్గానికి 'కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్' గా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన బాపూజీ త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులు,యువత తెలుసుకునేలా రాష్ట్ర పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చాలని అన్నారు.తెలంగాణలోని ఏదైనా ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి ఆయనకు గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.జాతీయ స్థాయిలో ఆయన సేవలను గుర్తించేలా 'కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డు' ఏర్పాటు చేయాలని సాయినేత సూచించారు.ప్రతి సంవత్సరం సామాజిక సేవ,ప్రజా ఉద్యమాలు,చేనేత రంగం, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వారికి ఈ పురస్కారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.97 ఏళ్ల వయసులోనూ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టి ఉద్యమ స్ఫూర్తిని చాటిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని సాయినేత పేర్కొన్నారు. ఆయన సేవలకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పద్మ పురస్కారాల నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటూనే, బాపూజీ విశిష్ట సేవలను గుర్తించే అవకాశాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.బాపూజీ ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా స్మారక కేంద్రం, జాతీయ అవార్డు, జిల్లాకు నామకరణం తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని యలగందుల సాయినేత కోరారు.



## ఫామ్‌హౌస్ హరీష్‌రావు సొల్లు కబుర్లు చెబుతున్నారు: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి): ఆలేరు నియోజకవర్గానికి వచ్చి హరీష్‌రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో కరెంటు కోతలు ఉన్నాయంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ "హరీష్‌రావు.. ఆలేరు నియోజకవర్గానికి మీరు ఏం ఎలగబెట్టారు?" అని ప్రశ్నించారు. పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర నలుమూలలా ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్న మీరు, మీ నాయకులు మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వాతావరణ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో నీటి కొరత వంటి అంశాలను కూడా రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలకు విద్యుత్ విషయంలో ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగుతుంటే, దీనిపైనా చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు.గతంలో పార్టీకి చెందిన వారికే మళ్లీ కండువాలు కప్పి, ఆలేరులో ఏదో గొప్ప కార్యక్రమం చేసినట్లు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని వారు విమర్శించారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేయలేదని, ఆలేరు నియోజకవర్గానికి రావాల్సిన నీటి విషయంలో కూడా గత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు.
ఆలేరు నియోజకవర్గానికి వచ్చి తపాస్‌పల్లి నీళ్లను తరలించుకుపోయిన చరిత్ర మీది కాదా? అని హరీష్‌రావును ప్రశ్నించారు.కరెంటు సమస్యపై రాజకీయాలు చేయడం సరికాదుఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడం వల్ల విద్యుత్ కొరత వంటి పరిస్థితులు ఏర్పడ్డాయని బీర్ల అయిలయ్య అన్నారు. ప్రజలకు ఇబ్బందులు



కలగకుండా ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రయత్నాలు చేస్తోందన్నారు. అయితే ప్రతిపక్షం ప్రజలకు వాస్తవాలను వివరించకుండా రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు.గతంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సబ్‌స్టేషన్‌కు వెళ్లి లాగ్‌బుక్‌లను అడిగినప్పుడు, అక్కడ లాగ్‌బుక్‌లు కనిపించని పరిస్థితి ఏర్పడిందని బీర్ల అయిలయ్య ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన విషయాలను ప్రజలు మర్చిపోలేదన్నారు.తమ పదేళ్ల పాలనలో జరిగిన విషయాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా అప్పులు చేసి రాష్ట్రంపై భారం మోపారని విమర్శించారు. కాళేశ్వరం, ఫామ్‌హౌస్‌ల వ్యవహారాలపై అసెంబ్లీలో మాట్లాడుతున్నందుకే హరీష్‌రావు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారని అన్నారు.గతంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో రైతులకు 12 గంటల విద్యుత్ మాత్రమే ఇచ్చారని, కానీ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఆలేరు నియోజకవర్గానికి హరీష్‌రావు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గానికి రావడానికి కూడా ఆయనకు నైతిక హక్కు లేదన్నారు.మోటకొండూరులో సమావేశం నిర్వహించిన హరీష్‌రావుకు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరగని కార్యాలయాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. మోటకొండూరులో ఎంఆర్ఓ, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, డబుల్ రోడ్లు, వంగపల్లి నుంచి మోటకొండూరుకు వెళ్లే అండర్‌పాస్ బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న విషయం ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్న సమయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు పాలన అందిస్తూ, రైతులు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందన్నారు.తమ ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు, ఫామ్‌హౌస్‌లకు సంబంధించిన అంశాలు ప్రజల ముందుకు వస్తున్న నేపథ్యంలో వాటి నుంచి దృష్టి మళ్లించేందుకు హరీష్‌రావు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు.హరీష్‌రావు ఎన్ని సమావేశాలు పెట్టినా, ఎన్ని మాటలు మాట్లాడినా "ఆలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డా" అని బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు ప్రజలు చైతన్యవంతులని, చిల్లర రాజకీయాలను కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. గత ప్రభుత్వ పాలన నచ్చకనే ప్రజలు వారిని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని వ్యాఖ్యానించారు.ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన పరిస్థితులను అధిగమించేందుకు ప్రజా ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం మానుకోవాలని హరీష్‌రావుకు సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడుద్దాం

హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆలేరు చైర్మన్ దాసి శంకర్

ఆలేరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి: తన జీవితాన్నే సమాజం కోసం అంకితం చేసిన గొప్ప నాయకుడని,స్వాతంత్ర్య పోరాటంనిజాం నిరంకుశ వ్యతిరేక





ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి,పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని హ్యాండ్లూమ్ విమర్శ కోఆపరేటివ్ సొసైటీ ఆలేరు చైర్మన్ దాసి శంకర్ కొనియాడారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాబూజీ 14 వ వర్ధంతి సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి సభ సందర్భంగా ఆలేరు పట్టణంలో హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆఫీస్ మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి పూలమాలలు వేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చింతకింది మురళి,సంఘం కార్యదర్శి గాడిపెల్లి రమేష్,వైస్ చైర్మన్ చింతకింది రంగా, సహాయ కార్యదర్శి బింగి నర్సింహులు, డైరెక్టర్స్ అందె రాములు, ఎలగందుల పద్మ, బేతి భాగ్య,మాజీ కార్యదర్శి ఎలాగందుల రామారుషి చేనేత నాయకులు చింతకింది రామానుజం, రచ్చ హన్మంతు,రేగోటీ వెంకటేష్,గుజ్జ అశోక్ చింతకింది సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## నామాని సత్యనారాయణ మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్


దేవరకొండ, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) : దేవరకొండ పట్టణానికి చెందిన నామాని సత్యనారాయణ మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో నిర్వహించిన సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన



ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర కుమార్ వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొడ్డు గోపాల్ గౌడ్, అడ్వకేట్ వనం జగదీశ్వర్, బొడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు, భవనీ శ్రీదర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో అక్రమాలను అరికట్టాలని వినతి

పాలకవీడు, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ): ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్



పార్టీ నాయకుల జోక్యం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. సోమవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్నటువంటి ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట ప్రజలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది సర్పంచులు అమాయకులైన పేదల దగ్గర డబ్బులు కూడా దండుకుంటున్నారని ఆరోపించారు. అనర్హులకే ఇండ్లను మంజూరు చేస్తూ నిరుపేదలైన ఇల్లు లేని లబ్దిదారులకు ఇల్లును మంజూరు చేయకుండా, వీళ్ళకి తొత్తులుగా ఉన్న నాయకులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని ఇప్పటికైనా ఎంపిడిఓ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలు సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చింతకింది మురహరికి వైద్య పండిత అవార్డు

ఆలేరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు డాక్టర్ మురహరి 40 సంవత్సరాల నుండి వైద్య సేవలను



అందించినందుకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాటి అంజన్ కుమార్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ మదర్ శ్రీకాంత్ సాగర్ హాస్పిటల్ సిబ్బంది భార్గవి ,కళ్యాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమ నిర్వహణ

భువనగిరి,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో, భువనగిరి పట్టణ మరియు మండల రేషన్ డీలర్లు భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల,సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకోవడం వలన యూనియన్ నాయకులు ప్రభుత్వం నుండి,కొట్లాడి డీలర్ లకు తోడ్పాటు అందిస్తారని అన్నారు.అదే విధంగా విధుల్లో ఉన్న రేషన్ డీలర్ ప్రమాదవశాత్తు చనిపోతే వారికి యూనియన్ తరఫున ఆర్థిక సహాయం అందించడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఏలగల రాజన్న,మరియు గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి,ఉపాధ్యక్షులు చింతల మల్లేశం గారు, మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ మండల కోశాధికారి నిమ్మల రమేష్, యుగేందర్ భాగ్యమ్మ శ్రీనివాస్ రాసాల వెంకటేష్,పిట్టల అశోక్ మామిళ్ళ కృష్ణ, జై వాణి వెంకటేష్,ఎడ్ల ఉమా నారాయణరెడ్డిమంజుల అమృతమ్మ పూస జాంగిర్ బుక్య భాస్కర్, బన్సీలాల్ ఎన్ రాజు,కే,బాలకృష్ణ ఉడుత



రమేష్ శివశంకర్ ఎన్ పోశెట్టి,గణేష్ రావు ఎం శేఖర్,నోముల ఆంజనే యులు,బాలు నాయక్ విద్యా నాయక్ మొదలైన రేషన్ డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం చిరస్మరణీయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి): తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులు, పద్మభూషణ్ ఆచార్య కొండా లక్ష్మణ్



బాపూజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట పట్టణ కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బాపూజీ చూపిన మార్గం, చేసిన సేవలు నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, జెల్లా వెంకటేష్ , శంబాల వెంకటేష్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైల రామలింగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మైల రామలింగయ్య ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, నార్కట్ పల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జీపీ గల్లీలో తాగునీటి సమస్యపై మిషన్ భగీరథ ఏఈ విచారణ



**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్. 21** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని జీపీ గల్లీలో మంచినీటి సమస్యపై ఇటీవల పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ ఏఈ వంశీ మంగళవారం జీపీ గల్లీని సందర్శించి తాగునీటి సరఫరాపై స్థానికులను విచారించారు. ఈ సందర్భంగా గల్లీ వాసులు మాట్లాడుతూ తమకు తాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా కావడం లేదని, అయితే ప్రస్తుతం ఒకటి లేదా రెండు బిందెల నీరు మాత్రమే వస్తోందని ఏఈ వంశీకి తెలిపారు. సమస్యను పరిశీలించిన ఏఈ వంశీ సంబంధిత అధికారులతో మాట్లాడి గల్లీలో మంచినీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, కారోబార్ శీను తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

★ ఏఈఓ రాకేష్ మినుకుల





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా త్వరితగతిన పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో అందుబాటులో ఉండి, సాగు చేస్తున్న పంటలకు సంబంధించిన పూర్తి వివరాలను సర్వేయర్లకు తెలియజేయాలని కోరారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం జరుగుతుందని, రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని రాకేష్ మినుకుల సూచించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి గ్రామ శివారు సర్వేయర్ కడెం భైరయ్య, దుమాల శ్రీకాంత్, రైతులు మహిపాల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు హామీల అమలుకై 27 నుండి కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర

★ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 27 నుంచి రైతుల హామీల అమలుకై కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి తెలిపారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి అధ్యక్షతన సైకిల్ యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుంచి బోధన్ నుండి ప్రారంభమై, అక్టోబర్ 4వ తేదీన జగిత్యాల వరకు దాదాపు 180 గ్రామాల మీదుగా కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ అందించడంతో పాటు, మేనిఫెస్టోలో పేర్కొన్న 10 రకాల పంటలకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సాయం అందించాలని, పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, నిజామాబాద్ నగరంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ (బోధన్), ముత్యంపేట్ చక్కెర కర్మాగారాలను తెరిపించాలని, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్ పీవో) తగిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించాలన్నారు.రైతుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ సైకిల్ యాత్రలో అన్నదాతలు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల ఇందూర్ రైతాంగ కల అయిన జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ మంజూరు చేస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాలయ నిర్మాణానికి స్థలం ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎరువులపై లక్షల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ, పీఎం-కిసాన్ ద్వారా ప్రతి ఏటా ఆర్థిక సాయం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. కానీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుల హక్కుల సాధనకై బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ సైకిల్ యాత్రలో రైతులు, సంఖ్యలో కదలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చ నాయకులు వెల్మ గంగారెడ్డి, అంతిరెడ్డి హరీష్ రెడ్డి, తోట చిన్నయ్య, జిల్లా పదాధికారులు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ ఖరారు

★ 8 ఫీట్ల పైన గణపతులు గోదావరికే



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సంధర్భంగా 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు పాత రూటు ప్రకారంగా అనగా నెహ్రూపార్కు , అర్సాపల్లి , జాన్కంపేట్ , నవీపేట్ మీదుగా బాసర కు వెళ్ల వచ్చుని, 8 ఫీట్ల కంటె ఎత్తుగల విగ్రహాలను రూటు మరల్చుడం జరిగిందని పోలీస్ కమీషనర్ సాయిచైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్కంపేటు నందు బ్రాడ్ గేజ్ రైలు హై టెన్షన్ రైల్వే లైన్ గలదని, కావున ఆ రూటు నందు 8 ఫీటుల కంటె ఎక్కువ ఎత్తు గల వాహనాలు వెళ్ళడం నిషేదించడం జరిగిందన్నారు. గణేష్ విగ్రహం 8 ఫీట్ లోపు గల విగ్రహాలను పాత రూటు ప్రకారంగా అనగా నెహ్రూపార్కు , అర్సాపల్లి , జాన్కంపేట్ , నవీపేట్ మీదుగా బాసర కు వెళ్లవచ్చున్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన గణపతులు గాజుల పేట , శివాజీ నగర్, గోల్ హన్మాన్ , అంగడి బజార్, ఎల్లమ్మ గుట్ట , పూలాంగ్ , రాజారాజేంద్ర చౌరస్తా చూట్టు ప్రాంతాలు , సాయినగర్ , గాయిత్రి నగర్ , కోటగల్లి, హౌసింగ్ బోర్డు , బోర్గామ్ , న్యాల్కల్ , నాగారాం మొదలగు కాలనీల వారు పూలాంగ్ - ఎన్.టి.ఆర్ చౌరస్తా - రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, శివాజీ చౌక్, దుబ్బా, జి.జి కాలేజీ చౌరస్తా, బైపాస్ రోడ్డు, డీఎస్ చౌరస్తా, ముబారక్ నగర్, మాణిక్ బండార్, దాస్ నగర్, మాక్లూర్, నందిపేట్ ( ఉమ్మెడ గ్రామ సరిహద్దులో గల గోదావరి బ్రిడ్జికి వెల్లవచ్చు) లేదా నవీపేట్, బాసర గోదావరి బ్రిడ్జికి వెళ్ళ వచ్చున్నారు. శోభాయాత్ర నిమజ్జనం ఆలస్యం లేకుండా , ప్రశాంతంగా విజయవంతంగా , ఆహ్లాద కరమైన భక్తి వాతావరణంలో జరగటానికి అన్ని గణేష్ మండలి నిర్వహకులు, భక్తులు, ప్రజలు అనునిత్యం సంబంధిత పోలీస్ వారికి సహకరించాలన్నారు.



## యుక్తితో.. నేర్పుగా వ్యవహరించాలి

★ భారత్-పశ్చిమాసియా సంబంధాలపై కల్నల్ రాజీవ్ అగర్వాల్





**పటాన్‌చెరు (ప్రజాజ్యోతి)** పశ్చిమాసియాతో భారతదేశానికి ఉన్న అనుబంధం చారిత్రకమైనదని, మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఈ సంబంధాలను యుక్తితో, నేర్పుగా కొనసాగించాల్సిన అవసరం ఉందని చింతన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ రీసెర్చ్ కన్సల్టెంట్, రిటైర్డ్ కల్నల్ రాజీవ్ అగర్వాల్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ)లో 'ప్రాంతీయ సంఘర్షణ, విచ్ఛిన్నత నేపథ్యంలో భారత--పశ్చిమాసియా విధానాన్ని పునఃసమీక్షించడం'పై



ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక రంగాల్లో భారత్--పశ్చిమాసియా బంధం విస్తరిస్తోందన్నారు. నిఘా సమాచార మార్పిడి, సైబర్ భద్రత, అంతరిక్షం, డ్రోన్లు, సముద్ర భద్రత రంగాల్లోనూ సహకారం పెరుగుతోందని వివరించారు. హోర్ముజ్ జలసంధి ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ.. ప్రపంచ ఇంధన సరఫరాలో కీలకమైన ఈ మార్గం భారత్‌కు వ్యూహాత్మకంగా ముఖ్యమన్నారు. భారత ప్రవాసులు, నావికుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు ఇంధన భద్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ముగింపులో భద్రత, మానవత, మౌలిక సదుపాయాలు, అనుసంధానం, ఇంధన భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, దౌత్యం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి అంశాలతో కూడిన 'షీల్డ్' ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించారు. కార్యక్రమంలో కేఎస్‌పీపీ డీన్, మాజీ దౌత్యవేత్త సయ్యద్ అక్బరుద్దీన్ పాల్గొన్నారు.



**గీతంలో పోషకాహార వారోత్సవాలు**

**ఆహార సాంకేతికతపై విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలు**

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో 'ఫుడ్ టెక్నో ఫెస్ట్--2026'తో జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సీఎస్ఐఆర్--సీఎఫ్‌టీఆర్ఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్ ఆహార శుద్ధి, సమతుల్య పోషకాహారం, ప్రత్యామ్నాయ ప్రోటీన్ లు ఆహార నష్టాన్ని తగ్గించే సాంకేతికతలపై వివరించారు. టెక్నికల్ డైరెక్టర్ దేబాశిష్ మొహంతి వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆహార ఉత్పత్తుల రూపకల్పనపై ప్రసంగించారు. విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్లు, నమూనాలు, వినూత్న ఆహార ఉత్పత్తుల పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి. నిహారిక, డాక్టర్ ఎం. సురేంద్రబాబు సమన్వయంతో నిర్వహించారు.

## సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన





**జిన్నారం (ప్రజాజ్యోతి)** జిన్నారం మున్సిపాలిటీ కేంద్రం 18 వ వార్డులో సిసి రోడ్లకు వార్డు కౌన్సిలర్ ఎర్రవల్లి దీన ప్రవీణ్ కాలనీవాసులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాలనీలో రోడ్డు సమస్య నెలకొని ఉన్నదని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు,సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నీలం నర్సింలు,జింకల శివరాజ్ ,అంజిరెడ్డి శ్రీనివాస్ గౌడ్, మేదరి అనిల్ ,మహేష్ గౌడ్ విజయ్ ,భాస్కర్,విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి జెట్ వినూత్న ఉపాధ్యాయ అవార్డు




**జిన్నారం (ప్రజాజ్యోతి)** జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు దావునూరి చంద్రశేఖర్ కు 2026 సంవత్సరానికి జెట్ వినూత్న ఉపాధ్యాయ అవార్డు లభించింది. విద్యార్థులకు కృత్యాధార, అనుభవపూర్వక బోధన అందిస్తూ, వినూత్న బోధనాభ్యసన సామగ్రితో అభ్యసనపై ఆసక్తిని పెంపొందిస్తున్నందుకు ఈ పురస్కారం దక్కింది. సోమవారం నగరంలోని సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి దినకర్ బాబు, నమూనా పాఠశాలల అదనపు సంచాలకుడు శ్రీనివాస్ తదితరుల చేతుల మీదుగా చంద్రశేఖర్ అవార్డును స్వీకరించారు. అవార్డును అందుకోవడం పై ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేస్తూ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## స్పెషల్ బస్సులు నడపాలని విద్యార్థుల ధర్నా

★ పాఠశాల, కళాశాల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి:** పాఠశాల, కళాశాల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బాదల్‌గాం, బెల్లాపూర్, పుల్కుర్తి, దోసపల్లి గ్రామాలకు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో పుల్కుర్తి వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. బస్సుల సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మనూర్ ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో సంప్రదించి విద్యార్థుల సమస్యను వివరించారు. పాఠశాల, కళాశాల సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సు నడిపించేలా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు.

# మెదక్ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

• ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని, ఆ దిశగానే నిరంతరం శ్రమిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని 'మాయ గార్డెన్' వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అర్హులకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇందిరమ్మ రాజ్యంలో' సంక్షేమం, అభివృద్ధి వేగంగా పరుగులు తీస్తున్నాయని, ప్రతీ పేదవానికి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీ స్టాల్ నుంచి టిఫిన్ సెంటర్ దాకా



మెదక్ (ప్రజాజ్యోతి) అనిల్ కష్టానికి కొత్త చిరునామా 'అనిల్ టిఫిన్ సెంటర్'ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్ కష్టాన్నే పెట్టుబడిగా మార్చుకున్న యువకుడికి పలువురి అభినందనలు నాణ్యతా ప్రమాణాలతో రుచికరమైన అల్పాహారం అందించాలని ఆకాంక్ష చిన్న టీ స్టాల్‌తో మొదలైన జీవన ప్రయాణం... కష్టాన్ని నమ్ముకుని ఒక్కో అడుగు ముందుకు వేసి నేడు సొంతంగా 'అనిల్ టిఫిన్ సెంటర్' ఏర్పాటు చేసుకునే స్థాయికి చేరింది. స్వయం ఉపాధి బాటలో ముందుకు సాగుతున్న అనిల్ జీవితంలో సోమవారం మరో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. మెదక్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన 'అనిల్ టిఫిన్ సెంటర్'ను మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు అనిల్‌కు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్ మాట్లాడుతూ.. వినియోగదారులకు పరిశుభ్రతతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రుచికరమైన అల్పాహారాన్ని అందించాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో నాణ్యతే కీలకమని, ప్రజల ఆదరణను సంపాదించుకుని అనిల్ మరింతగా ఎదగాలని కోరారు.

**యువతకు స్ఫూర్తిగా అనిల్ ప్రయాణం**

చిన్న ఉపాధితో మొదలై.. సొంత వ్యాపారం వైపు సాగిన అనిల్ ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. టీ స్టాల్‌లో వినియోగదారులను ఆత్మీయంగా పలకరిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవనం సాగించిన అనిల్ ఇప్పుడు టిఫిన్ సెంటర్‌తో మరో అడుగు ముందుకు వేశారు. చేసే పని చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదు.. ఆత్మగౌరవంతో కష్టపడి ఎదగాలనే సంకల్పమే విజయానికి తొలి మెట్టు అని అనిల్ జీవితం నిరూపించిందని ప్రశంసించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంపత్, ఆవారి రాజశేఖర్, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు భూపతిరాజ్, జోజి, పలువురు సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

• రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సాయి రెడ్డి



ములుగు,సెప్టెంబర్21(ప్రజాజ్యోతి) శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలను రోటరీ క్లబ్ గజ్వేల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వంటిమామిడిలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి రోటరీ క్లబ్ గజ్వేల్ అధ్యక్షుడు సాయి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ తొలి దశ,మలిదశ ఉద్యమాల్లో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలకపాత్ర ఆయన సేవలు రోటరీ క్లబ్ గజ్వేల్ అధ్యక్షుడు కొక్కొండ సాయి రెడ్డి సభ్యులు స్మరించుకున్నారు. తెలంగాణ యువత ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ రోటరీ 3150 జోనల్ చైర్మన్లు కర్ణాకర్ రెడ్డి,జగదీశ్వర్,రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ కార్యదర్శి బాలకృష్ణ,కోశాధికారి కరుణాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి,బాపురెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలి

• ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):- గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వశీ స్థలం కేటాయించాలని సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్ కోరారు. సోమవారం అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వివరించారు. ఎన్సానపల్లి గ్రామంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థలం కేటాయించి, కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రక్రియను త్వరగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్‌ను సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

### కడవేర్గులో బతుకమ్మ

# మెట్లకు శాశ్వత విద్యుత్ సౌకర్యం



చేర్యాల,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి): రాబోయే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలోని కడవెర్గు గ్రామంలో శాశ్వత విద్యుత్ సౌకర్యం కల్పించారు. గ్రామంలోని పెద్దమ్మ మందిరం నుంచి చెరువు కట్ట వద్ద ఉన్న బతుకమ్మ మెట్ల వరకు శాశ్వత విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ తెలిపారు. దీంతో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామస్తులకు రాత్రివేళల్లో విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పండుగ కార్యక్రమాలు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు ఈ ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగా సురేందర్, వార్డు సభ్యుడు కొమ్మినేని నరేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది, హెల్పర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో తిరుపతిరెడ్డి

• భక్తులకు స్వయంగా అన్నం వడ్డించిన కంఠారెడ్డి

• గణేష్ ఉత్సవాల సందర్భంగా మెదక్ పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది













మెదక్ (ప్రజాజ్యోతి) గణనాథుడి దర్శనం కోసం ఏర్పాటు చేసిన మండపాలను కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్ మాయ గంగామణి మల్లేశం ఇంటి వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడిని తిరుపతిరెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం జీకేఆర్ గార్డెన్ వద్ద గల గణేష్ మండలి గణనాథుని, శాంతినగర్ లోని శివశక్తి గణేష్ మండలి, ఫతేనగర్ లోని దత్త సాయి గణేష్ మండలి మండపాలకు చేరుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానంలో భక్తులతో కలిసి పాల్గొన్న తిరుపతిరెడ్డి.. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో మెదక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బట్టి. ఉదయ్ కుమార్, జుబర్ అహ్మద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి. మాజీ ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి సర్పంచ్ అందె కొండల్ రెడ్డి బిఆర్ఎస్వీ నాయకులకు గంజి నవీన్,చంద్రమోహన్ గౌడ్, జగదీష్,కిరణ్ గౌడ్,నాగరాజు కిరణ్ గౌడ్,ప్రవీణ్ సాయి, రోహన్,మహేందర్ వివిధ మండపాల గణేష్ మండలి సభ్యులు,సున్నం సతీష్,గొల్ల శ్రీనివాస్,ఇప్ప నారాయణ,లోకమయిన మనోహర్, వెంకగొని సాయి గౌడ్ ,రోహన్ గౌడ్,రిత్విక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొంగలే

• బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ • నర్సాపూర్ అసెంబ్లీ కార్యాలయంలో బీజేపీ విలేకరుల సమావేశం

• మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్, హరీష్ రావు • ప్రజల దృష్టి మరల్చేందుకే నాటకాలాడుతున్నారని ఆగ్రహం



మెదక్ (ప్రజాజ్యోతి) కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొంగలేనని, ప్రజలను మోసం చేయడంలో పోటీ పడుతున్నాయని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులై ఉండి కూడా బుల్లెట్ ప్రూఫ్ ఏసీ బస్సుల్లో ఫామ్‌హౌస్ గేట్ల వద్దకు వెళ్లి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దిగజారుడు రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. "నువ్వు కొట్టినట్లు చెయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా" అనే రీతిలో ఇరు పార్టీల నాయకులు నాటకాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. వీరి డ్రామాలను బీజేపీ మెదక్ జిల్లా శాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పటికైనా కళ్ళు తెరవాలని హితవు పలికారు. ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**జిల్లాలకు తీరని అన్యాయం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు మెదక్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులుగా ఉండి కూడా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు తీరని అన్యాయం చేశారని మల్లేష్ గౌడ్ ఆరోపించారు. కనీస అభివృద్ధిని పట్టించుకోకుండా స్వార్థ రాజకీయాలు చేశారని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, నారాయణ రెడ్డి, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, మండల అధ్యక్షుడు నీలి నగేష్, రవి, నర్సాపూర్ పట్టణ కన్వీనర్ ప్రేమ్, జిల్లా మోర్చా నాయకులు నగేష్ గౌడ్, నర్సారెడ్డి, పార్టీ నాయకులు షాదుల్లా, నర్సయ్య, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లలో ఉంటలేరు..

• పేదల కోసం కట్టిన ఇండ్లు ఖాళీగా ఎందుకు? • అర్హులకు డబల్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్




చిన్నకోడూరు, సెప్టెంబర్21, (ప్రజాజ్యోతి):- సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి నిబంధనల ప్రకారం వారికే డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని చిన్నకోడూరులోని డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్నకోడూరు మండల కేంద్రం నుండి చౌడారం గ్రామాల మధ్య తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారన్నారు. అప్పట్లో అర్హులైన లబ్ధిదారులని గుర్తించి 48 ఇండ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారన్నారు. కానీ ఇండ్ల పట్టాలు అందించిన కొద్ది రోజులకే కొంతమంది డబల్ ఇండ్లను ఖాళీ చేసి మండల కేంద్రంలో నివాసముంటున్నట్లు తెలిపారు. కొందరికి సొంత ఇల్లు ఉన్న కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారని ఆరోపించారు. వ్యవసాయ భూములు సైతం ఉన్నవాళ్లకి డబుల్ బెడ్ రూమ్లను కట్టబెట్టారని అసలైన లబ్ధిదారులకు ఇండ్లు లేక నేటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. 48 ఇండ్లు ఉంటే 15 ఇండ్లలో మాత్రమే లబ్ధిదారులు నివసిస్తున్నారని మిగిలిన ఇండ్లు ఖాళీగా ఉండటంతో శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. ఊరికి దూరంగా ఉండటంతో రాత్రిపూట అడవి జంతువుల బెడద తమకు తప్పడం లేదంటూ వాపోయారు. పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవని,సగానికి పైగా ఎక్కువమంది ఉండకపోవటంతో రాత్రి సమయంలో భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమిచ్చి లైన్లో ఉండకుండా ఇతర ప్రాంతాలలో ఉంటున్న వారిని గుర్తించి వారికి ఇచ్చిన ఇండ్ల పట్టాలను రద్దుచేసి ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అసలైన అర్హులకే అందించాలని కోరారు.

# గణేష్ నిమజ్జనంలో డీజే బేస్ పెట్టొద్దు

• చేర్యాల సిఐ రమేష్



చేర్యాల,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి): గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని చేర్యాల సిఐ రమేష్ డీజే ఆపరేటర్లకు సూచించారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో డీజే ఆపరేటర్లను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. నిమజ్జనం సమయంలో డీజేలకు అధిక బేస్ పెట్టి ప్రజలకు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. అనంతరం డీజే ఆపరేటర్లను ఎమ్మార్వో సమక్షంలో బైండ్‌ఓవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ రమేష్, ఎస్ఐ అపూర్వరెడ్డి హెచ్చరించారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు

చిన్నకోడూరు, సెప్టెంబర్21,(ప్రజాజ్యోతి):- మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ మూడు దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. రెవెన్యూ శాఖ రెండు, వ్యవసాయ శాఖ సంబంధించి ఒకటి దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజావాణిలో తహసిల్దార్ సలీమ్, ఎంపీడీవో జనార్ధన్ తో పాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


## ప్రజావాణిలో 2 వినతులు

ములుగు,సెప్టెంబర్21 (ప్రజాజ్యోతి) ములుగు ఎంపీడివో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి,మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి తో పాటు మండల స్థాయి కి చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొనగా సమస్యల పరిష్కారం కోసం ఇద్దరు మాత్రమే దరఖాస్తు చేసుకోగా ఒకరు రెవెన్యూ కు సంబంధించి,ఇంకొకరు పశువుల ఆసుపత్రి కి సంబంధించి దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు.

## ప్రజావాణికి 117 వినతులు

**- పెండింగ్ లేకుండా పరిష్కరించాలి - కలెక్టర్ దీపక్ తివారి**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై 117 వినతులను కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, గ్రామ పంచాయతీలు, గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, డీఆర్వో స్వర్ణలత, జెడ్పీ సీఈఓ సుధీర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన

**అంగన్వాడీ టీచర్ స్వరూప**



**బంట్వారం సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల పరిధిలోని సల్బత్తపూర్ గ్రామంలో సోమవారం నాడు అంగన్వాడీ కేంద్రంలో టీచర్లు స్వరూప ప్రమీల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం పై బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ స్వరూప మాట్లాడుతూ.. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు కూరగాయలు పప్పులు, చిరుధాన్యాలు తదితర పోషక పదార్థాలను రోజువారి ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు, పిల్లల ఎదుగుదల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలయ్య, హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తుకారాం, వార్డు మెంబర్ గల్ల బాలరాజ్, ఎస్ఎంసి చైర్మన్ శివ కల, ప్రమీల, ఆయాలు లక్ష్మి, గోరెమ్మ, గర్భిణీ స్త్రీలు బాలింతలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో మహావీర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**- హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్**



**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో మహావీర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు చారి, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి నరసింహ,రవీందర్ యాదవ్,భార్గవ్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,వేణుగోపాల్ చారి, కొండారెడ్డి సుమన్,నరసింహ గౌడ్,మహావీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికలు

**నలుగురు అభ్యర్థులను ప్రకటించిన ఎన్నికల కమిటీ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల కమిటీ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 2న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కర్మన్‌ఘాట్ లోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. అధ్యక్ష పదవికి మొత్తం నలుగురు అభ్యర్థులు నేతికార్ రవికుమార్(కాగడా), జమాల్ పూర్ బందులాల్(ఆవు దూడ), గజిబిన్ కార్ సురేష్‌లాల్(బస్సు), గజిబిన్ కార్ బన్నిలాల్(కెమెరా) గుర్తులతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సంఘానికి సంబంధించిన ఓటర్లు ఎన్నికల రోజున నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రానికి హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇతర పూర్తి వివరాల కోసం ఫోన్ : 9494365428 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలి

**- ఈ నెల 30 వరకు చివరి తేదీ**
**- వ్యవసాయ విస్తీర్ణ అధికారి హరి ప్రసాద్**



**ధారూర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నాగసమందర్ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి హరి ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగసమందర్ క్లస్టర్ పరిధిలోని గడ్డమీద గంగారం, రుద్రారం, నాగసమందర్, అల్లాపూర్ గ్రామాల రైతులు ఆగస్టు 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని పట్ట పాస్ బుక్ పొందిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ నెల 22 నుంచి 30 వరకు గ్రామాలలో రైతు రిజిస్ట్రేషన్ క్యాంపెయిన్లు నిర్వహించనున్నాని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పత్తి, వరి, కంది, మొక్కజొన్న వంటి పంటల కనీస మద్దతు పొందవచ్చు, ఎఫ్.ఎఫ్.ఎస్(ఫ్రేమెవర్క్ ఆఫ్ ఫెర్టిలైజర్ సేల్స్ ఆప్) ద్వారా సులువుగా ఎరువులను బుక్ చేసుకోవచ్చన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సేవలు మరియు ఇతర ప్రయోజనాలు పొందవచ్చన్నారు. రైతు సేవలు సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలకు ఉపయోగపడుతుందన్నారు. వీటికి అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు కు లింకు ఉన్న ఫోన్ నెంబర్ ఉండాలన్నారు. మీ సేవ కేంద్రం ద్వారా కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రైతులు ఈ నెల 30వ తేదీ వరకు రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోనీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవీ స్వీకారోత్సవం





**యాలాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**
యాలాల ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం (గ్రాజా) నూతన చైర్మన్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ బుర్నాపురి నర్సింలుమరియు పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, ఆశప్ప, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, పద్మమ్మ, మోహన్ నాయక్, అనంతమ్మ, వీరప్ప అమృతప్ప పదవీ స్వీకారోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య రాజకీయ నాయకులు, సహకార శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు హాజరై నూతన చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా చూస్తానని మరియు పీఏసీఎస్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## ప్రజాసేవలో నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి



**షాద్‌నగర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో పద్మశాలి సంఘం, కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత, ప్రజాసేవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బాపూజీ చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, షాద్‌నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వి.రామారావు, మందారం నరసింహులు, ట్రెజరర్ గోర్ల రాము, జంగయ్య, బాలస్వామి, బి. నర్సింలు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ముబారక్, దర్శన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, జమాల్పూర్ చందు, ఖదీర్, హాజిపల్లి సర్పంచ్ కుమార్, వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక మహా హారతి

**అల్వాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**
అల్వాల్ సర్కిల్ సూర్య నగర్ కాలనీ మచ్చ బొల్లారంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మహిళా విభాగ్ మల్కాజ్‌గిరి అసెంబ్లీ కన్వీనర్ శ్రీమతి కరుణ శ్రీ కందుకూరి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ చైర్మన్ శ్రీమతి శశికళ, అరుణ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై మహా హారతిలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు, అనురాధ దేవి, ఉదయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో సాగిన సామూహిక మహా హారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**- నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**
**- హాజరైన కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్**





**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ రైల్వే స్టేషన్ వద్ద చైతన్య వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన ప్రభు నేతాజీ యూత్ సభ్యులు తుప్పర రవీందర్,గాలిగాని శేఖర్, మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం, దైవత్వం మరెక్కడ లేదన్నారు. ప్రతి ఒక్కరూ మరొకరికి సహాయపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు చారి, కర్రోళ్ల సురేందర్, అమడపురం రణధీర్ గౌడ్, చైతన్య యూత్ ప్రెసిడెంట్ కర్రోళ్ల లక్ష్మయ్య,సభ్యులు తుప్పర రమేష్, జోగు బాలరాజ్, తుప్పర గణేష్, తుప్పర శంకర్, గాలిగాని వెంకటయ్య, జోగు అంజయ్య, కరోళ్ల రవి, కసిగానీ యాదయ్య, కరాటే నరసింహ, మల్లేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతి పిల్లలకు ప్రభుత్వ బడి నిర్మించాలి

**హాజీపల్లి శివారులో పాఠశాల కోసం పంచాయతీ తీర్మానం**



**ఫరూక్‌నగర్:** హాజీపల్లి గ్రామ శివారులో నివసిస్తున్న సంచార జాతుల పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసింది. సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ తీర్మాన ప్రతిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. గ్రామ శివారులో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని గ్రామస్థులు తెలిపారు. పిల్లలకు సమీపంలోనే విద్య అందుబాటులోకి వచ్చేలా పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బడి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు విష్ణు, సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, రాము, జంగయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం భవన పునరుద్ధరణ పనులకు శ్రీకారం



**పరిగి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఉన్న ముదిరాజ్ సంఘం భవనంలో పునరుద్ధరణ పనులలో భాగంగా ఫ్లోరింగ్ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ప్రారంభించారు. సంఘం భవనంలోని పాత ఫ్లోరింగ్ దెబ్బతినడంతో సభ్యుల వినియోగానికి అనుకూలంగా ఉండేలా నూతన ఫ్లోరింగ్ ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి మున్సిపాలిటీ సహకారం అందిస్తుందని చైర్‌పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, వంశీ, శ్రీధర్, రాములు, పవన్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**- ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి**
**- తాండూర్ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్**



**తాండూరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :** తాండూరు బస్సు డిపో పరిధిలో గల వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు బస్ స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సెల్ నెంబరు 9063469572కు ఫోన్ చేసి సరైన సమాచారంతో ఇచ్చిన సమయంలో సంప్రదించాలని కోరారు. ప్రయాణికుల నుండి వచ్చే ప్రతి సమస్యను నమోదు చేసుకొని తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

## ఏకదంతునికి ప్రత్యేక పూజలు

**న్యూ బోయిన్‌పల్లిలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాడవాడలా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ఏకదంతునికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. న్యూ బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్ లారీ అడ్డా అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండప నిర్వాహకులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో జంపన ప్రతాప్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లారీ అడ్డా అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో ప్రత్యేక హోమం



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో కొలువైన గణనాథుని సన్నిధిలో కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.ముద్దం నర్సింహ యాదవ్ స్వయంగా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో అభివృద్ధి, శ్రేయస్సు కలగాలని గణనాథుడిని ప్రార్థించారు. విఘ్నాలను తొలగించి ప్రజలకు శాంతి, సంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన హోమంతో ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## హైదరాబాద్‌లో ప్రీమియం క్వార్ట్జ్‌కు పెరుగుతున్న డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** లగ్జరీ హౌసింగ్ మార్కెట్ విస్తరణతో హైదరాబాద్‌లో ప్రీమియం క్వార్ట్జ్ సర్ఫేస్‌లకు డిమాండ్ పెరుగుతోందని స్పెక్టా వ్యవస్థాపకుడు అంకిత్ జైన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2025-26లో రూ.10 కోట్లకు పైబడిన గృహాల విభాగంలో రూ.8,562 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని తెలిపారు. డిజైన్ డెమోక్రసీ 2026లో సంస్థ 'క్రెస్ట్ కలెక్షన్'ను ప్రదర్శించిందని పేర్కొన్నారు. భారత దేశపు తొలి సూపర్-జంబో, అల్ట్రా-స్లీక్ 12 ఎంఎం క్వార్ట్జ్ కలెక్షన్‌గా పేర్కొన్న ఇందులో 9 షేడ్స్ ఉన్నాయని చెప్పారు. కోకాపేటలో రాబోయే ప్రతి 10 లగ్జరీ ప్రాజెక్టుల్లో 4 క్వార్ట్జ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు.

# కోరుట్లలో వీధి కుక్కల స్వైర విహారం!

### సెంట్రింగ్ కార్మికుడిపై కుక్కల గుంపు దాడి.. రెండు చేతులకు గాయాలు

### పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా స్పందన కరువు.. అధికారుల నిర్లక్ష్యంపై పట్టణవాసుల ఆగ్రహం

### చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయం.. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

కోరుట్ల, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు



న్నాయి. తాజాగా రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్ అనే కార్మికుడిపై వీధి కుక్కల గుంపు దాడి చేయడంతో పట్టణంలో ఆందోళన నెలకొంది.సోమ వారం రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్‌పై ఒక్కసారిగా వీధి కుక్కలు గుంపుగా దాడి చేశాయి. కుక్కల దాడిలో అతడి రెండు చేతులకు గాయాలయ్యాయి. అతడు కేకలు వేయడంతో సమీపంలోని స్థానికులు అప్రమత్తమై కర్రలతో కుక్కలను తరిమి, ఆరిఫ్‌ను రక్షించారు. స్థానికులు సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**– పట్టణమంతా కుక్కల గుంపులే..**

కోరుట్ల పట్టణంలోని, జామే మస్జీద్ వెనుక ప్రాంతంలో, కల్లూరు రోడ్డు, ఝూన్సీ రోడ్డు, రహీంపూర్, బాబ్రీ చౌక్, హాజీపూర్, మోమిన్‌పూర్, గంగంపేట్, ఓల్డ్ బస్‌స్టాండ్ ప్రాంతం, టీచర్స్ క్లబ్ రోడ్డుతో పాటు పలు కాలనీలు, ప్రధాన రహదారులపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

రాత్రి వేళల్లోనే కాకుండా పగటి సమయంలో కూడా కుక్కలు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ వాహనదారులు, పాదచారులను వెంటాడుతున్నాయని వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంటపడటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**– చిన్నారులు, వృద్ధుల్లో తీవ్ర భయాందోళన**

వీధి కుక్కల బెడదతో చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, తిరిగి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లే వృద్ధులు, మహిళలు సైతం కుక్కల గుంపులను చూసి వెనుదిరగాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– పత్రికల్లో ఎన్నో కథనాలు.. అయినా స్పందన ఏదీ?**

కోరుట్లలో వీధి కుక్కల సమస్యపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురిత



మైనప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో స్పందించక పోవడం దారుణమని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై ఎన్నిసార్లు వార్తలు వచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి



వ్యక్తమవుతోంది. సమస్య తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**– మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడొద్దు!**

తాజాగా ఆరిఫ్‌పై జరిగిన కుక్కల దాడి అధికారులకు మరో హెచ్చరికగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.వీధి కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టడంతో పాటు, కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయపడకుండా రోడ్లపై తిరిగే పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని వారు పేర్కొంటున్నారు.

**– ఇకనైనా అధికారులు మేల్కొనాలి:**

ఒక వ్యక్తిపై కుక్కల గుంపు దాడి చేసిన ఘటన జరిగిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన, నిబంధనలకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21( ప్రజాజ్యోతి ): ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత



శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి , అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 145 అర్జీలు రాగా.. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 37, కరీంనగర్ నగరపాలక కు32 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం, హన్మాజిపేట్ గ్రామాల్లో





ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులతో మాట్లాడి, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, జరుపుకుంటున్నారు అని, అదేవిదంగా నిమజ్జనం రోజు కూడా సమయపాలన పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని కేసు లు అయిన తర్వాత బాధపడటం కంటే చట్ట పరిధిలో ఉండటం మంచిది అని సూచించారు.
ప్రతీ గ్రామం లో గతం లో వినాయక నిమజ్జనం సందర్భంగా న్యూసెన్స్ చేసిన వారిని మరియు ఇప్పుడు కూడా కొంత మందిని గుర్తించాం అని వారి పై నిఘా పెట్టటం జరిగింది అని అట్టి వారు జాగ్రత్త గా ఉండాలి అని హెచ్చరించారు.

## ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరమర్శించిన రసమయి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బి ఆర్



ఎస్ సీనియర్ నాయకులు, ఆరెపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా సోమవారం రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భూమిరెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి అధైర్య పడకండి మీ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలో ఆర్యవైశ్య సంఘం సేవా కార్యక్రమానికి అతిథుల ప్రశంసలు వెలువ

కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజా జ్యోతి): కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై బి రామ్మోహన్, కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్తా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుండి ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వయంగా వడ్డిస్తూ



భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా భావం పెరుగుతుందని కొనియాడారు. అన్నదానం వంటి పుణ్య కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఎంపీడీవో,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాసెట్టి నాగరాజు, వార్డు సభ్యులు,వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

### నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి ): ప్రభుత్వం అందించే చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ను పారదర్శకంగా చేపట్టి... నిర్ణిత గడువులో ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "చేయూత పెన్షన్" ప్రక్రియలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలోని కాశ్మీర్ గడ్డ, ముకరాంపుర తదితర ప్రాంతాల్లో పర్యటించారు. నగరపాలక సంస్థ అధికారులు చేస్తున్న చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ను కమీషనర్ ప్రత్యక్షంగా లబ్ధిదారుల ఇండ్లలోకి వెళ్లి తనిఖీ చేసి పరిశీలించారు. వెరిఫికేషన్ లో దరఖాస్తుదారుల వివరాలు అధికారులు సేకరిస్తున్న తీరు, ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. చేయూత పెన్షన్ ఆన్ లైన్ ఆప్ ను స్వయంగా తనిఖీ చేసి... పోర్టల్ లో రూపొందించిన అంశాలను పరిశీలించారు. వెరిఫికేషన్ లో దరఖాస్తు దారుల నుండి ఎలాంటి ఆధారాలు సేకరిస్తున్నారు... వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను గుర్తించడానికి ఏ ప్రమాణాలు ఉపయోగిస్తున్నారనే కోనంలో అధికారుల నుండి వివరాలు అడిగితెలుసుకున్నారు. పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... చేయూత పెన్షన్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీస్కోని... సంబంధిత ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తుల విచారణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా



విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. తప్పుడు సమాచారానిక తావు లేకుండ జాగ్రత్తలు చేపట్టి బాధ్యతయుతంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి భూమానందం, ఆర్ఐలు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీజే శబ్దం కంటే.. మనిషి ప్రాణం విలువైనది!

### అధిక శబ్దంతో ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు ముప్పు

### ఒక్క పూట ఆనందం కోసం.. కుటుంబాలకు తీరని విషాదం మిగల్చొద్దు

### కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజలకు సీఐ లక్ష్మీనారాయణ హెచ్చరిక

కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి: పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులు ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, అయితే అధిక శబ్దంతో కూడిన డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే. లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. ఒక్క పూట వినోదం కోసం చేసే నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని కుటుంబాలకు తీరని విషాదం మిగిలే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.వ్యాధులతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఒకవైపు ఉంటే.. నేటి రోజుల్లో అధిక శబ్దం, శబ్ద కాలుష్యం కారణంగా కూడా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని సీఐ పేర్కొన్నారు. పండుగల సమయంలో డీజేలను పరిమితులకు మించి వినియోగించడం వల్ల శబ్ద కాలుష్యం పెరగడమే కాకుండా, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.



**– ఒక్క పూట ఆనందం.. ఒక కుటుంబానికి తీరని లోటు:**

డీజేలు, అధిక శబ్దాల విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. క్షణిక ఆనందం కోసం చేసే నిర్లక్ష్యం వల్ల అనుకోని ప్రమాదం జరిగితే ఒక కుటుంబానికి జీవితాంతం తీరని లోటు మిగిలే అవకాశం ఉందన్నారు.మన ఒక్క పూట ఆనందం కోసం.. ఒక కుటుంబానికి తీరని లోటు మిగల్చవద్దు. డీజేలకు దూరంగా ఉందాం.. మన ప్రాణాలు, మన కుటుంబం మనకు ముద్దు అని ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**– ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం:**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి ప్రాంతాల ప్రజలు పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులను ప్రశాంతంగా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని సీఐ కోరారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అధిక శబ్దం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పండుగల ఆనందాన్ని అందరూ కలిసి పంచుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

**– డీజేలపై ప్రత్యేక నిఘా.. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చినా చర్యలు:**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో డీజేలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇతర మండలాలు, జిల్లాల నుంచి డీజేలను తీసుకొచ్చే అవకాశం ఉండటంతో సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పండుగ ఊరేగింపు మార్గాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. కోరుట్ల సర్కిల్ పరిధిలో డీజేలకు పూర్తిగా నిషేధం ఉన్నందున, ఎక్కడి నుంచి డీజే తీసుకొచ్చినా అనుమతించేది లేదని సీఐ కే. లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్వచ్ఛత మన బాధ్యత :సర్పంచ్ కవిత

చిగురు మామిడి/సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి: చిగురుమామిడిమండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సన్నీళ్ల కవిత మాట్లాడుతూ మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదాని అన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్, అన్నవేణి శ్రీనివాస్,మానస, మంజులా, రమ, పంచాయతీ కార్యదర్శి సంపత్ గ్రామస్తులు సంపత్ రెడ్డి, రాజయ్య, కొమురయ్య,గట్టు సంపత్ పారిశుధ్య కార్మికులు రాజేశ ం, స ంబ య ్య, సమ్మయ్య,రామవ్వ,మూతవ్వ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఆవునూర్‌లో గణేష్ విగ్రహాన్ని దర్శించుకున్న ధార్మిక సెల్ మండల కన్వీనర్

ముస్తాబాద్: సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): మండలంలోని ఆవునూర్ గ్రామంలో బండ్ ఆఫ్ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని ముస్తాబాద్ మండల ధార్మిక సెల్ కన్వీనర్ ధీటి సత్తయ్య సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధీటి సత్తయ్య మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉప సర్పంచ్ నక్కల రాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కటకం మహేష్, కాసరపు రవి, శ్రీకాంత్, శశి, గంగాడి బుచ్చిరెడ్డి, మంత్రి అవినాష్, సారగొండ వెంకన్న, నక్కల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా మండల కో-కన్వీనర్ ఉమ్మనవేణి ధను, యూత్ సభ్యులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న నిఖార్సైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ

వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి. భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల అర్బన్ కాలనీ వేములవాడలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని, బాపూజీ 1938లో పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీ బౌలీలో అరెస్టయ్యారని, 1940లో న్యాయవాద వృత్తి చేసేటప్పుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వారి తరపున వాదించి కేసులను గెలిపించేవారని, 1942 క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమాలలో పాల్గొన్నారని, 1940లో ఆంధ్ర



మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల, ప్రచారం అమ్మకం చేపట్టారని, 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై, కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ఎగరవేసి సంచలనం సృష్టించారని, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పై, పౌర హక్కులపై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజుల్లో తాను అధ్యక్షునిగా 'సిటిజెన్ ప్రొటెక్షన్ కమిటీ', ఏర్పాటు చేసి ప్రజా చైతన్య కార్యక్రమాలు రూపొందించారని, బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారని, కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో క్యాబినెట్ లో చిన్న తరహా, కుటీర పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తూ 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేశారని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని, 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమని, తెలంగాణ అంతటా బస్సు యాత్ర చేపట్టి, చార్మినార్ నుంచి అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర నిర్వహించారని, 1958లో సచివాలయం సమీపంలో హుస్సేన్ సాగర్ తీరాన (ప్రస్తుత నెక్లెస్ రోడ్డు లో) భూమి కొని 'జలదృశ్యం', నిర్మించుకున్నాడని, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా బాపూజీ నివాసం 'జలదృశ్యం'లోనే పురుడుపోసుకుందని, బాపూజీ 97 సంవత్సరాల వయసులో 2012, సెప్టెంబరు 21న హైదరాబాదులో మరణించాడని, రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయం కు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం గా పేరు పెట్టడం జరిగిందని, తన ఆస్తులను, జీవితాన్ని ధారపోసిన కొండంత వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శనేతగా బాపూజీ గుర్తింపు పొందారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు చిత్తశుద్ధితో కృషిచేసి మూడు తరాల ఉద్యమ వారిధిగా నిలిచిన ఆదర్శనేత కొండా లక్ష్మణ్ బాపూజీ" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### మధుసూదన్ రావు కుటుంబాన్ని
## పరామర్శించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన బొద్దులూరి మధుసూదన్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన దశదినకర్మ సోమవారం కావడంతో, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు ప్రముఖులు, తిరుమల రావు ఉన్నారు.

## చాయ్ దునియా టీ షాప్‌ను ప్రారంభించిన మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)** పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల నూతనంగా చాయ్ దునియా టీ షాప్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ షాప్ ప్రారంభించేందుకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను సోమవారం నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై టీ షాప్ ను ప్రారంభించి, అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాలు పైనే కాకుండా, వ్యాపారం పైన కూడా మక్కువ చూపి జీవనోపాధి అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రజలకు మెరుగైన సేవలు అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### సింగరేణి పీవీఎన్ఆర్
## కాలనీలో గణనాథుని పూజలు



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)** సింగరేణి పి.వి.ఎన్.ఆర్ కాలనీలో గణనాథుని నవరాత్రుల ఉత్సవాల్లో సందర్భంగా 6వ రోజు కావడంతో స్వామివారికి అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. 108 రకాల తీర్థప్రసాదాలతో గణనాధునికి మహా ప్రసాదం అందించారు. పూజల్లో పాల్గొనేందుకు భాస్కర్ నాగప్రకాష్ ,పూజిత, రాజశేఖర్ ,లతారత్న, దంపతులు పూజల్లో పాల్గొన్నారు. నాగ ప్రకాష్ కుమారుడు నాగ ఆదిత్య కాలనీలోని పిల్లలకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, నరేందర్, మల్లేష్, భాస్కర్ లాల్ ,సందీప్,కాలనీవాసులు, భక్తులు ఉన్నారు.

### రాయల్ యూత్ గణేష్ ఉత్సవ
### కమిటీ అన్నదాన కార్యక్రమానికి
## దొరేపల్లి శ్వేతకు ఘన స్వాగతం





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** రాయల్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్, 56వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు ఆమెకు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా దొరేపల్లి శ్వేత కొనియాడారు. తమను ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములను చేసినందుకు కమిటీ నాయకుడు సోదరుడు కరీంకు, ఇతర కమిటీ సభ్యులందరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యుల కృషిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ అభినందించారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు దిశా నిర్దేశం

- ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: డాక్టర్ లక్ష్మి ఆకుల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సమగ్ర వికాసానికి, చికిత్సకు సేవలు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని 'రుగ్వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, 'బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ సంస్థల ఫౌండర్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ఆకుల పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమె ప్రజలందరికీ, పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ఆమె అన్నదాన దాతగా వ్యవహరించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా చిన్నారులకు మంచి ఆరోగ్యం, ఆనందం,విజయం,సమృద్ధి లభించాలని ఆమె ఆకాంక్షించారు. విశిష్ట నిపుణురాలు: ఆటిజం,ఎడిహెచ్‌డి, ఇతర ప్రత్యేక వైద్య సమస్యలతో బాధపడుతున్న పిల్లల సమగ్ర పునరావాసం, చికిత్సలో ఆమె నిపుణురాలిగా గుర్తింపు పొందారు. క్యాన్సర్ పరిశోధనలు: ఆంకాలజీ (క్యాన్సర్) విభాగంలో రీసెర్చ్ స్కాలర్‌గా వ్యాధి నివారణ, అధునాతన వైద్య పద్ధతులపై ఆమె పరిశోధనలు సాగిస్తున్నారు. ఫార్మా రంగం: 'జెనివిస్ రెమిడీస్ ఫార్మాస్యూటికల్స్' సంస్థ రీజినల్ హెడ్‌గా పనిచేస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. విఘ్నాలు తొలగించే వినాయకుని పండగ సందర్భంగా ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ సంస్థలు నిరంతరం కృషి చేస్తాయని ఆమె ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# మణుగూరులో చెక్కు బౌన్స్ తీర్పు


- చోడవరం వ్యక్తికి పరిహారంతో ఆరు నెలల జైలు
- రూ.8 లక్షల అప్పు తీర్చకపోవడంతో కోర్టు సీరియస్..!
- 2017లో ఇచ్చిన చెక్కు బౌన్స్..! 9 ఏళ్ల తర్వాత తీర్పు చెప్పిన మణుగూరు కోర్టు..
- సరిపడా బ్యాలెన్స్ లేక బౌన్స్ అయిన చెక్కు..! న్యాయం దక్కించుకున్న మణుగూరు వ్యాపారి..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/మణుగూరు. సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి : –** అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇచ్చిన చెక్కు బౌన్స్ అయిన కేసులో మణుగూరు కోర్టు సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. చెక్కు బౌన్స్ కేసులో దోషిగా తేలిన ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.8 లక్షల పరిహారం చెల్లించాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం.. చోడవరం ప్రాంతానికి చెందిన బాలాజీ వర్మ అనే వ్యక్తి మణుగూరుకు చెందిన శ్రీనివాస్ వద్ద రూ.8 లక్షలు రుణంగా తీసుకున్నాడు. తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు 2017లో రూ.8 లక్షల విలువైన చెక్కును శ్రీనివాస్ కు ఇచ్చాడు. అయితే బ్యాంకులో సరిపడా నగదు లేకపోవడం తో ఆ చెక్కు బౌన్స్ అయింది. దీంతో బాధితుడు శ్రీనివాస్ న్యాయ నోటీసు పంపించగా, ముద్దాయి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. చేసేదేమీ లేక శ్రీనివాస్ మణుగూరు కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువైనట్లు నిర్ధారించి ఈ శిక్ష విధించారు. ఫిర్యాదుదారుడు శ్రీనివాస్ తరఫున న్యాయవాదులు బొమ్మా రామకోటయ్య, అన్వేష్ యలమంచిలి వాదనలు వినిపించారు. కేసు గెలిపించినందుకు ఫిర్యాదుదారుడు న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

# టెండర్ దక్కించుకొని, గార్డుల ప్రాణాలతో చెలగాటమా..?

- 190 మంది గార్డులకు శిక్షే..! మూడు నెలలుగా సెక్యూరిటీ సామగ్రి లేదు...
- చీకట్లో వణుకుతున్న సెక్యూరిటీ గార్డులు...
- సింగరేణి సెక్యూరిటీ అధికారుల తీరుపై అనుమానాలు...
- సింగరేణి కాంట్రాక్టర్ పై చర్యలు ఎప్పుడూ..?




**మణుగూరు క్రైమ్, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** సింగరేణి మణుగూరు ఏరియాలో 190 మంది ప్రాణాలతో సదరు కాంట్రాక్టర్ చెలగాటమాడుతున్నారు. బొగ్గు బావులు, కీలక కార్యాలయాలు, అధికారుల కాలనీలకు కాపలా ఉండే సెక్యూరిటీ గార్డుల నెత్తినే చేతులెత్తేస్తున్న దుస్థితి నెలకొంది. నూతన టెండర్ దక్కించుకుని మూడు నెలలు గడిచినా, గార్డులకు ఇవ్వాల్సిన కనీస సామగ్రి ఇవ్వకుండా శ్రీ సాయిరాం సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ చేతులెత్తేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం ప్రతి గార్డుకు యూనిఫామ్, బూట్లు, లాఠీ, టార్చ్‌లైట్, వాటర్ బాటిల్, రైన్‌కోట్, విజిల్ ఇవ్వాలి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. పాత, చిరిగిపోయిన బట్టలతో, చెప్పులతోనే సెక్యూరిటీ గార్డులు డ్యూటీ చేస్తున్నారు. వర్షంలో రైన్‌కోట్ లేక , తడిసి ముద్దయ్యి వణుకుతూనే విధులు నిర్వహిస్తున్నారు. చీకటి రాత్రుల్లో టార్చ్‌లైట్ లేక, చేతిలో లాఠీ కూడా లేకుండా గస్తీ తిరగాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.

**నిబంధనలు కాగితాలకే పరిమితమా..!!అధికారుల పర్యవేక్షణ ఏదీ..?**
టెండర్ ఇచ్చిన తర్వాత కాంట్రాక్టర్ ఏం చేస్తున్నాడో చూడాల్సిన బాధ్యత సింగరేణి సెక్యూరిటీ అధికారులది కాదా..? మూడు నెలలుగా సామగ్రి ఇవ్వకపోయినా అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డుల్లో సామగ్రి ఇచ్చినట్లు బిల్లులు పెట్టుకుని, క్షేత్రంలో మాత్రం గార్డులకు చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా సొమ్ము చేసుకుంటున్నారా..? అనే కోణంలో విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది. సింగరేణి ఆస్తులకు రక్షణ కల్పించే గార్డులకే రక్షణ లేకపోతే, ఇక సింగరేణి భద్రత ఎలా ఉండబోతుందో అర్థం చేసుకోవచ్చని పలువురు చర్చించుకోవడం చర్చనీయంశంగా మారింది. టెండర్ తీసుకుని లాభాలు దండుకుంటూ, కార్మికుల చెమటను దోచుకునే ఈ తీరుపై సింగరేణి ఉన్నత యాజమాన్యం వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు, బాధ్యత విస్మరించిన అధికారులపై కూడా విచారణ జరపాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నారు.

# రాళ్లపురం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- సబ్ కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి



**చర్ల , సెప్టెంబర్ 21 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని అటవీ ప్రాంత గ్రామమైన రాళ్లపురంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించారు. అటవీ ప్రాంతంలో ఉన్న రాళ్లపురం గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవల కోసం ఆసుపత్రులకు వెళ్లడంతో పాటు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు కూడా రహదారి సమస్యగా మారిందని అన్నారు .గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టేందుకు అటవీ శాఖ నుంచి త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని, అలాగే తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతిపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అటవీ శాఖ అధికారులతో మాట్లాడి రహదారి నిర్మాణానికి త్వరితగతిన అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పరిటాల సంతోష్ కుమార్, గ్రామస్తులు ముసికి ప్రవీణ్, ముసికి రాజయ్య, కరాటం గంగయ్య, ముసికి గంగోలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకుడు మట్ట నరసింహారావు పిలుపు




**చర్ల, సెప్టెంబర్ 21:(ప్రజా జ్యోతి):** ఖమ్మంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకుడు మట్ట నరసింహారావు పిలుపునిచ్చారు. సోమవారం చర్ల మండల కేంద్రంలో రైతులు, మహిళలతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మట్ట నరసింహారావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న క్వింటాకు రూ.3,000, పత్తి క్వింటాకు రూ.15,000 ధర కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లు, యూరియా యాప్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలకు రైతులు, కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కుంజ జోగారావు, సంతపూరి సురేష్, గొంది మూయన్న, కొండ స్వామి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### యాతాలకుంట టన్నెల్
## పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

- పనులు త్వరితగతిని పూర్తి చేయాలని అధికారులు ఆదేశం



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మండల పరిధిలోని యాతాలకుంట సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ పనులను ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ల్యాండ్ ఎక్విజేషన్ కంప్లీట్ కావాలని, రైతులకు సకాలంలో నీరందించాలని, అధికారులకు ఆదేశించారు. ములకలపల్లి మండలం కమలాపురం వద్ద సీతారామ పంప్ హౌస్ పరిస్థితిలను, అక్కడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఆయన వెంట అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు ఉన్నారు.

### ఐడీఓసీలో ఎల్ ఆర్‌బి ఆర్‌ఓఆర్
### అట్రాసిటీస్ పై ముగ్గురు కమీషన్ సభ్యులతో
## కలిసి అధికారులతో సమీక్షా

- ఎస్సీ ఎస్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
- ఎస్సీ, ఎస్టీ ప్రజలనుబి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు
- భద్రగిరి మార్ట్ ఆదర్శనీయం
- ఐటిడిఏ పిఓ రాహుల్ ను అభినందించిన కమిషన్ చైర్మన్
- బాధితుల సమస్యలను పరిశీలించి అధికారులకు ఎండార్స్ చేసిన కమిషన్ చైర్మన్







**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తూ, రక్షణ చట్టాలను రూపొందించిందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా ఐ.డీ.ఓ.సీ లో ల్యాండ్, సర్వీస్( ఆర్.ఓ.ఆర్), అట్రాసిటీస్ అంశాలపై అధికారులతో , ముగ్గురు కమీషన్ సభ్యులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు, రాష్ట్రంలోనే అతి పెద్ద ఏజెన్సీ జిల్లా భద్రాద్రి జిల్లా అని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీల భూమి సమస్యలు, బ్యాక్ లాగ్ పోస్టులు వివరాలు, ఉద్యోగులు రక్షణ కోసం చట్టాలను, రోస్టర్ విధానాలు,రూపొందించి వాటిని అమలు చేసేందుకు కమిషన్ చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల పైన ఉద్యోగులపైన ఎటువంటి వేధింపులు కానీ చిత్రహింసలు గాని ఇబ్బందులు గురి చేసిన శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ హెచ్చరించారు. న్యాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఎఫ్.ఐ.ఆర్, చార్జిషీట్, కమిషన్, కంపన్సేషన్ వరకు పారదర్శకంగా ఉండేందుకు అధికారులు పనిచేయాలని ఆదేశించారు.భద్రాద్రి జిల్లాకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు అదేవిధంగా వివిధశాఖల అధికారుల నుంచి వివరాలు తోపాటు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నివేదిక రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి జిల్లా పోలీస్ శాఖ నివేదికను కమిషన్ చైర్మన్ అడుగగా 2014 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 1115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరించారు. అందులో 51 కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్నాయని, వాటిలో 20 కేసులో చార్జింగ్ చార్జిషీట్ చేశామని, రెండు హైకోర్టు స్టేలు ఉండగా, 9 కేసులు లీగల్ ఒపీనియన్ కోసం ఉన్నాయని, 20 పెండింగ్ కేసులు ప్రస్తుతం ఉన్నట్లు జిల్స్ ఎస్పీ వివరించారు. ఈ క్రమంలోనే జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీ, డీ.ఆర్.డీ.ఓ, ఎస్సీ కార్పొరేషన్, గురుకులాల, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ప్రజా పరిషత్, ఉపాధి శాఖ మున్సిపల్ శాఖ, వ్యవసాయ శాఖ, పరిశ్రమలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్ జ్యోతిరావు పూలే డిసిఓ, జిల్లా రెవెన్యూ, ఫారెస్ట్, ఐటీడీఏ లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలు ఉద్యోగుల సమస్యలు ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్య భర్తీ కానీ బ్యాక్లాగ్ పోస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారి అభ్యున్నతే లక్ష్యంగా వివిధ పథకాల అమలుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ల సమస్యల పరిష్కారానికి న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుల కోసం పని చేయాలని ఆదేశించారు. భద్రాద్రి గిరి మార్ట్ ఏర్పాటు ఆదర్శంనీయమని కమిషన్ చైర్మన్ భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ను అభినందించారు. గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో వారి సాంప్రదాయ వృత్తి ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా భద్రాచలంలో ఈ గిరిమార్టును ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. వారి ఉత్పత్తులు ను ఏర్పాటు చేసి, గిరిజనుల జీవనశైలి విధి,విధానాలను కళ్ళకు కట్టే విధంగా చూపించిన మ్యూజియం అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం న్యాయంకోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్,నీలాదేవి,డీ.బీ.ఎఫ్ శంకర్ లతో కమిషన్ చైర్మన్ వెంకటయ్య దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు రిఫర్ చేసి ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే సమస్యలు పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు భద్రాద్రి పోలీస్, ఏ.ఆర్ విభాగాల ఆధ్వర్యంలో గాడ్ ఆఫ్ హానర్ ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, భద్రాచలం ఐటిడిఏ పి.ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,డీ. ఆర్.ఓ పద్మావతి, సిపిఓ సునీత, జిల్లా షెడ్యూలు కులముల అధికారిని శ్రీలత, కార్పొరేషన్ ఈ.డీ ఉపేందర్,జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,డీపీఓ అనూష, డీ.ఏ.వో బాబురావు, విద్యుత్ శాఖ ఈ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో వీధి కుక్కల స్వైర విహారం!

సెంట్రింగ్ కార్మికుడిపై కుక్కల గుంపు దాడి.. రెండు చేతులకు గాయాలు

పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా స్పందన కరువు.. అధికారుల నిర్లక్ష్యంపై పట్టణవాసుల ఆగ్రహం

చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయం.. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

కోరుట్ల, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు



న్నాయి. తాజాగా రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్ అనే కార్మికుడిపై వీధి కుక్కల గుంపు దాడి చేయడంతో పట్టణంలో ఆందోళన నెలకొంది.సోమ వారం రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్‌పై ఒక్కసారిగా వీధి కుక్కలు గుంపుగా దాడి చేశాయి. కుక్కల దాడిలో అతడి రెండు చేతులకు గాయాలయ్యాయి. అతడు కేకలు వేయడంతో సమీపంలోని స్థానికులు అప్రమత్తమై కర్రలతో కుక్కలను తరిమి, ఆరిఫ్‌ను రక్షించారు. స్థానికులు సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**– పట్టణమంతా కుక్కల గుంపులే..**

కోరుట్ల పట్టణంలోని, జామే మస్జీద్ వెనుక ప్రాంతంలో, కల్లూరు రోడ్డు, ఝాన్సీ రోడ్డు, రహీంపూర్, బాబ్రీ చౌక్, హాజీపూర్, మోమిన్‌పూర్, గంగంపేట్, ఓల్డ్ బస్‌స్టాండ్ ప్రాంతం, టీచర్స్ క్లబ్ రోడ్డుతో పాటు పలు కాలనీలు, ప్రధాన రహదారులపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.
రాత్రి వేళల్లోనే కాకుండా పగటి సమయంలో కూడా కుక్కలు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ వాహనదారులు, పాదచారులను వెంటాడుతున్నాయని వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంటపడటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నా యని స్థానికులు పేర్కొంటున్నారు.

**– చిన్నారులు, వృద్ధుల్లో తీవ్ర భయాందోళన**

వీధి కుక్కల బెడదతో చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, తిరిగి తీసుకురావా ల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లే వృద్ధులు, మహిళలు సైతం కుక్కల గుంపులను చూసి వెనుదిరగాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– పత్రికల్లో ఎన్నో కథనాలు.. అయినా స్పందన ఏదీ?**

కోరుట్లలో వీధి కుక్కల సమస్యపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురిత



మైనప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో స్పందించక పోవడం దారుణమని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై ఎన్నిసార్లు వార్తలు వచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి



వ్యక్తమవుతోంది. సమస్య తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**– మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడొద్దు!**

తాజాగా ఆరిఫ్‌పై జరిగిన కుక్కల దాడి అధికారులకు మరో హెచ్చరికగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.వీధి కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు నిబంధన లకు అనుగుణంగా చర్యలు చేపట్టడంతో పాటు, కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయప డకుండా రోడ్లపై తిరిగే పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికా రులపై ఉందని వారు పేర్కొంటున్నారు.

**– ఇకనైనా అధికారులు మేల్కొనాలి:**

ఒక వ్యక్తిపై కుక్కల గుంపు దాడి చేసిన ఘటన జరిగిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన, నిబంధనలకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21( ప్రజాజ్యోతి ): ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత



శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి , అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 145 అర్జీలు రాగా.. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 37, కరీంనగర్ నగరపాలక కు32 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం, హన్మాజిపేట్ గ్రామాల్లో





ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులతో మాట్లాడి, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, జరుపుకుంటున్నారు అని, అదేవిదంగా నిమజ్జనం రోజు కూడా సమయపాలన పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని కేసు లు అయిన తర్వాత బాధపడటం కంటే చట్ట పరిధిలో ఉండటం మంచిది అని సూచించారు.
ప్రతీ గ్రామం లో గతం లో వినాయక నిమజ్జనం సందర్భంగా న్యూసెన్స్ చేసిన వారిని మరియు ఇప్పుడు కూడా కొంత మందిని గుర్తించాం అని వారి పై నిఘా పెట్టటం జరిగింది అని అట్టి వారు జాగ్రత్త గా ఉండాలి అని హెచ్చరించారు.

## ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరమర్శించిన రసమయి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బి ఆర్



ఎస్ సీనియర్ నాయకులు, ఆరెపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా సోమవారం రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భూమిరెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి అధైర్య పడకండి మీ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలో ఆర్యవైశ్య సంఘం సేవా కార్యక్ర మానికి అతిథుల ప్రశంసలు వెలువ

కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజా జ్యోతి): కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై బి రామ్మోహన్, కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్తా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుండి ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వయంగా వడ్డిస్తూ



భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా భావం పెరుగుతుందని కొనియాడారు. అన్నదానం వంటి పుణ్య కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఎంపీడీవో,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాసెట్టి నాగరాజు, వార్డు సభ్యులు,వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి ): ప్రభుత్వం అందించే చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ను పారదర్శకంగా చేపట్టి... నిర్ణిత గడువులో ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "చేయూత పెన్షన్" ప్రక్రియలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలోని కాశ్మీర్ గడ్డ, ముకరాంపుర తదితర ప్రాంతాల్లో పర్యటించారు. నగరపాలక సంస్థ అధికారులు చేస్తున్న చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ను కమీషనర్ ప్రత్యక్షంగా లబ్ధిదారుల ఇండ్లలోకి వెల్లి తనిఖీ చేసి పరిశీలించారు. వెరిఫికేషన్ లో దరఖాస్తుదారుల వివరాలు అధికారులు సేకరిస్తున్న తీరు, ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలిం చారు. చేయూత పెన్షన్ ఆన్ లైన్ ఆప్ ను స్వయంగా తనిఖీ చేసి... పోర్టల్ లో రూపొందించిన అంశాలను పరిశీలించారు. వెరిఫికేషన్ లో దరఖాస్తు దారుల నుండి ఎలాంటి ఆధారాలు సేకరిస్తున్నారు... వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను గుర్తించడానికి ఏ ప్రమాణాలు ఉపయో గిస్తున్నారనే కోనంలో అధికారుల నుండి వివరాలు అడిగితెలుసుకు న్నారు. పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... చేయూత పెన్షన్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీస్కోని... సంబంధిత ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తుల విచారణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా



విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. తప్పుడు సమాచారానిక తావు లేకుండ జాగ్రత్తలు చేపట్టి బాధ్యతయుతంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి భూమానందం, ఆర్ఐలు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీజే శబ్దం కంటే.. మనిషి ప్రాణం విలువైనది!

అధిక శబ్దంతో ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు ముప్పు

ఒక్క పూట ఆనందం కోసం.. కుటుంబాలకు తీరని విషాదం మిగల్చొద్దు

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజలకు సీఐ లక్ష్మీనారాయణ హెచ్చరిక

కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి: పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులు ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, అయితే అధిక శబ్దంతో కూడిన డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే. లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. ఒక్క పూట వినోదం కోసం చేసే నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని కుటుంబాలకు తీరని విషాదం మిగిలే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.వ్యాధులతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఒకవైపు ఉంటే.. నేటి రోజుల్లో అధిక శబ్దం, శబ్ద కాలుష్యం కారణంగా కూడా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితులు కనిపి స్తున్నాయని సీఐ పేర్కొన్నారు. పండుగల సమయంలో డీజేలను పరిమితులకు మించి వినియోగించడం వల్ల శబ్ద కాలుష్యం పెరగడమే కాకుండా, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.





**– ఒక్క పూట ఆనందం.. ఒక కుటుంబానికి తీరని లోటు:**

డీజేలు, అధిక శబ్దాల విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. క్షణిక ఆనందం కోసం చేసే నిర్లక్ష్యం వల్ల అనుకోని ప్రమాదం జరిగితే ఒక కుటుంబానికి జీవితాంతం తీరని లోటు మిగిలే అవకాశం ఉందన్నారు.మన ఒక్క పూట ఆనందం కోసం.. ఒక కుటుంబానికి తీరని లోటు మిగల్చవద్దు. డీజేలకు దూరంగా ఉందాం.. మన ప్రాణాలు, మన కుటుంబం మనకు ముద్దు అని ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**– ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం:**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి ప్రాంతాల ప్రజలు పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులను ప్రశాంతంగా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవా లని సీఐ కోరారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహక రించాలని విజ్ఞప్తి చేశారు.అధిక శబ్దం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పండుగల ఆనందాన్ని అందరూ కలిసి పంచుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

**– డీజేలపై ప్రత్యేక నిఘా.. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చినా చర్యలు:**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో డీజేలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇతర మండలాలు, జిల్లాల నుంచి డీజేలను తీసుకొచ్చే అవకాశం ఉండటంతో సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పండుగ ఊరేగింపు మార్గాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. కోరుట్ల సర్కిల్ పరిధిలో డీజేలకు పూర్తిగా నిషేధం ఉన్నందున, ఎక్కడి నుంచి డీజే తీసుకొచ్చినా అనుమతించేది లేదని సీఐ కే. లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్వచ్ఛత మన బాధ్యత :సర్పంచ్ కవిత

చిగురు మామిడి/సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి: చిగురుమామిడిమండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సన్నీళ్ల కవిత మాట్లాడుతూ మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదని అన్నారు.గ్రా మాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ





కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్, అన్నవేణి శ్రీని వాస్,మానస, మంజులా, రమ, పంచాయతీ కార్యదర్శి సంపత్ గ్రామస్తులు సంపత్ రెడ్డి, రాజయ్య, కొమురయ్య,గట్టు సంపత్ పారిశుధ్య కార్మికులు రాజేశ ం, స ంబ య ్య, సమ్మయ్య,రామవ్వ,మూతవ్వ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవునూర్‌లో గణేష్ విగ్రహాన్ని దర్శించుకున్న ధార్మిక సెల్ మండల కన్వీనర్

ముస్తాబాద్: సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): మండలంలోని ఆవునూర్ గ్రామంలో బండ్ ఆఫ్ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని ముస్తాబాద్ మండల ధార్మిక సెల్ కన్వీనర్ ధీటి సత్తయ్య సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధీటి సత్తయ్య మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉప సర్పంచ్ నక్కల రాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కటకం మహేష్, కాసరపు రవి, శ్రీకాంత్, శశి, గంగాడి బుచ్చిరెడ్డి, మంత్రి అవినాష్, సారగొండ వెంకన్న, నక్కల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా మండల కో–కన్వీనర్ ఉమ్మనవేణి ధను, యూత్ సభ్యులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న నిఖార్సైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ

వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి. భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల అర్బన్ కాలనీ వేములవాడలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని, బాపూజీ 1938లో పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీ బౌలీలో అరెస్టయ్యారని, 1940లో న్యాయవాద వృత్తి చేసేటప్పుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వారి తరపున వాదించి కేసులను గెలిపించేవారని, 1942 క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమాలలో పాల్గొన్నారని, 1940లో ఆంధ్ర



మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల, ప్రచారం అమ్మకం చేపట్టారని, 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై, కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ఎగరవేసి సంచలనం సృష్టించారని, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పై, పౌర హక్కులపై తీవ్ర నిర్బంధం కొనసాగు తున్న రోజుల్లో తాను అధ్యక్షునిగా 'సిటిజెన్ ప్రొటెక్షన్ కమిటీ', ఏర్పాటు చేసి ప్రజా చైతన్య కార్యక్రమాలు రూపొందించారని, బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారని, కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో క్యాబినెట్ లో చిన్న తరహా, కుటీర పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తూ 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేశారని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని, 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమని, తెలంగాణ అంతటా బస్సు యాత్ర చేపట్టి, చార్మినార్ నుంచి అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర నిర్వహించారని, 1958లో సచివాలయం సమీపంలో హుస్సేన్ సాగర్ తీరాన (ప్రస్తుత నెక్లెస్ రోడ్డు లో) భూమి కొని 'జలదృశ్యం', నిర్మించుకున్నాడని, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా బాపూజీ నివాసం 'జలదృశ్యం'లోనే పురుడుపోసుకుందని, బాపూజీ 97 సంవత్సరాల వయసులో 2012, సెప్టెంబరు 21న హైదరాబాదులో మరణించాడని, రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయం కు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం గా పేరు పెట్టడం జరిగిందని, తన ఆస్తులను, జీవితాన్ని ధారపోసిన కొండంత వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శనేతగా బాపూజీ గుర్తింపు పొందారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు చిత్తశుద్ధితో కృషిచేసి మూడు తరాల ఉద్యమ వారిధిగా నిలిచిన ఆదర్శనేత కొండా లక్ష్మణ్ బాపూజీ" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.